http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 11 అక్టోబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## రైతు భరోసా జాడా పత్తా లేదు



- వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని..
- వంచనతో మళ్లీ ముంచిన సర్కారు!
- లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే.. వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయం
- పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేసారు..?
- ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎట్లా ఎగిరిపోయాయి..?
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

## ఎస్సీ వర్గీకరణ తర్వాతే గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించాలి

- రేవంత్ రెడ్డికి మందకృష్ణ మాదిగ డిమాండ్
- కమిటీల పేరుతో కాలయాపన చేసి, కమిషన్ల పేరుతో జాప్యం చేసి, ఉన్న ఉద్యోగాలను కొల్లగొడుతాం అంటే మాదిగ జాతి ప్రజలు ఊరుకోరు



## స్క్రాప్ పాలసీ సిద్ధం చేసిన సర్కార్

- 15 ఏళ్లు దాటిన వాహనాలను స్వచ్ఛందంగా స్కాపింగ్ చేసుకుంటే రాయితీలు ఇస్తామన్న ప్రభుత్వం
- రాష్ట్రవ్యాప్తంగా స్క్రాప్ వాహనాలను గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటుకు సన్నాహాలు
- వాహనాలు చెకింగ్ కోసం ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లు అందుబాటులోకి తీసుకురానుంది తెలంగాణ ప్రభుత్వం



హైదరాబాద్

తెలంగాణలో 15 ఏళ్లు దాటిన వాహనాలను స్వచ్ఛందంగా స్కాపింగ్ చేసుకుంటే రాయితీలు ఇస్తామన్న ప్రభుత్వం అందుకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా స్క్రాప్ వాహనాలను గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. సారథి, వాహన్ పోర్టల్‌లో చేరిన రాష్ట్రప్రభుత్వం స్కాప్ పాలసీలో మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. వాహనాలు చెకింగ్ కోసం ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లు అందుబాటులోకి తీసుకురానుంది తెలంగాణ ప్రభుత్వం. దీనిపై ఇప్పటికే కేంద్రంలో సంప్రదింపులు జరపుతోంది. రాష్ట్రంలో 37 కొత్త టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని - మిగతా3లో



## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

- ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసిన కేంద్రం
- ఏపీకి రూ.7,211 కోట్లు... తెలంగాణకు రూ.3,745 కోట్లు విడుదల
- అత్యధికంగా యూపీకి రూ.రూ.31,962 కోట్లు
- రాష్ట్రాల అభివృద్ధి, మూల ధన వ్యయానికి ఊతమిచ్చేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని కేంద్రం భావన


## రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు..

అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

వర్లి శ్మశాన వాటికలో ముగిసిన అంత్యక్రియలు

పలువురు ప్రముఖులు ఈ అంత్యక్రియల్లో పాల్గొని రతన్ టాటాకు కడసారి కన్నీటి వీడ్కోలు

కేంద్ర ప్రభుత్వం తరపున హెూంమంత్రి అమిత్ షా హాజరు



## ఏపీ కేడర్‌కు ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్!





- ఆమ్రపాలి సహా 11 మంది అధికారుల విజ్ఞప్తికి కేంద్రం తిరస్కరణ...
- ఏపీకి వెళ్లాలని ఆదేశాలు
- తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని కోరిన ఆమ్రపాలి, రొనాల్డ్ రోస్
- ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు

హైదరాబాద్

తెలంగాణలో కొనసాగుతున్న ఆమ్రపాలి కాటా, రొనాల్డ్ రోస్ తదితర అధికారులను ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణలోనే కొనసాగించాలన్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యంతరాలను కేంద్రం తోసిపుచ్చింది. వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీప్రసాద్, మల్లెల ప్రశాంతి తదితర అధికారులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. కానీ వారి విజ్ఞప్తిని తిరస్కరించిన కేంద్రం... ఏపీకి వెళ్లాలని వారికి ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి - మిగతా3లో

## చిత్తు చిత్తుల బొమ్మ

### అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



- గల్లీగల్లీ నుంచి హైదరాబాద్ బస్తీల వరకు వేడుకలు ఆకాశాన్నంటాయి.
- పలువురు మహిళ నేతలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా..
- మరోపక్క ఊరూవాడా పూలవనంలా మారిపోయింది
- మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో రాష్ట్ర వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది.
- అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తున్నాయి.

హైదరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గురువారం చివరి రోజైన సద్దుల బతుకమ్మ కావడంతో తెలంగాణ గల్లీగల్లీ నుంచి హైదరాబాద్ బస్తీల వరకు వేడుకలు ఆకాశాన్నంటాయి. ఇటు ట్యాంక్‌బండ్ పరిసరాల్లో మంత్రి సీతక్క సహ పలువురు మహిళ నేతలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా.. మరోపక్క ఊరూవాడా పూలవనంలా మారిపోయింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో రాష్ట్ర వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో - మిగతా3లో



## 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయండి

- కేరళ అసెంబ్లీ తీర్మానం
- 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన దేశంలోని సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది
- 'ఈ ప్రతిపాదన అప్రజాస్వామికం
- దేశంలోని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైవిధ్యాలను దెబ్బతీసే ప్రయత్నం
- ఖర్చులను తగ్గించడానికి, సులభతరమైన పాలనను నిర్ధారించడానికి సులభమైన మార్గాలున్నాయి.

## ఎన్సీకి నలుగురు స్వతంత్రుల మద్దతు

కాంగ్రెస్ సపోర్ట్ లేకుండా ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం

ఆవిరయిన మెహబూబా ముఫ్తీ ఆశలు

జమ్ముకశ్మీర్‌లో కాంగ్రెస్ పరిస్థితి మరింత దిగజారనున్నది.

మరోవైపు జమ్ము ప్రాంతంలో ఆధిపత్యం ప్రదర్శించిన బీజేపీ ఊహించినట్లుగానే 29 సీట్లు గెలుచుకున్నది.



# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు




**ముంబయి:** టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు ముగిశాయి. ముంబైలోని వర్లి శ్మశాన వాటికలో మహారాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించింది కేంద్రం తరఫున హెూంమంత్రి అమిత్ షా హాజరయ్యారు.
రతన్ టాటా ముంబైలోని బ్రీచ్ కాండీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఆయన భౌతిక కాయాన్ని ప్రముఖులు, అభిమానుల సందర్శనార్థం ముంబైలోని నారిమన్ పాయింట్లో ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఉంచారు. సినీ, రాజకీయ, వ్యాపార దిగ్గజాలు రతన్ టాటాకు కడసారి నివాళులర్పించారు. సాయంత్రం 4 గంటలకు రతన్ టాటా భౌతిక కాయాన్ని ఎన్సీపీఏ నుంచి అంతిమ యాత్రగా వర్లి శ్మశాన వాటికకు తీసుకెళ్లారు. అక్కడ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. పలువురు ప్రముఖులు ఈ అంత్యక్రియల్లో పాల్గొని రతన్ టాటాకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు.

**కడచూపుకు తరలివచ్చి..**

అంతర్జాతీయ స్థాయి సంస్థను నెలకొల్పి ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించి, తన సంపాదనలో 60 శాతానికిపైగా పేదల సంక్షేమానికి ఖర్చు పెట్టిన టాటా గ్రూప్ మాజీ చైర్మన్ రతన్ నావల్ టాటా(86) బుధవారం రాత్రి మరణించారు. రెండు దశాబ్దాలకు పైగా టాటా గ్రూప్నకు అధిపతిగా ఉన్న రతన్ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో దక్షిణ ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్లో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ.. పరిస్థితి విషమించి బుధవారం రాత్రి 11.30 గంటలకు తుది శ్వాస విడిచారు. న్యూయార్క్లోని ఇథాకాలోని కార్నెల్ యూనివర్సిటీలో చదువుకున్న రతన్ టాటా 1962లో భారత్కు తిరిగి వచ్చి కుటుంబాన్ని పోషించడానికి ఓ దుకాణంలో పనిచేశారు. డిసెంబర్ 28, 1937న నావల్ టాటా, సూని టాటా దంపతులకు పార్సీ జొరాస్ట్రియన్ కుటుంబంలో రతన్ టాటా జన్మించారు. రతన్కు జిమ్మీ నావల్ టాటా, నోయెల్ టాటా అనే సోదరులున్నారు. రతన్ టాటా, ఆయన తమ్ముడు జిమ్మీ ముంబయి డౌన్టౌన్లో నివసించే అమ్మమ్మ నవాజ్బాయి దగ్గర పెరిగారు. ఆయన పార్థివదేహాన్ని కడసారి చూసేందుకు వేల సంఖ్యలో నేతలు, ప్రముఖులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు.

# సామాన్యుల కలను సాకారం చేసిన రతన్ టాటా




**హైదరాబాద్:** ముగ్గురు పిల్లలను ఓ బైక్పై ఎక్కించుకుని వెళ్లే తల్లి దండ్రులను మనం ఇప్పటికీ చూస్తుంటాం. ఇలా దృశ్యమే భారత వ్యాపార దిగ్గజం రతన్ టాటా కంట్లో పడింది. ముంబై వీధుల్లో తల్లిదండ్రుల మధ్య నలిగిపోతూ బైక్పై వెళ్తున్న పిల్లలను చూసిన ఆయన చలించిపోయారు. ఎలాగైనా సామాన్యులకు కూడా కారును అందుబాటులోకి తేవాలని, అదీ వారు కొనగలిగే ధరలోనే ఉండాలనుకున్నారు. తయారీ ఖర్చు ఎక్కువైనా వెనక్కి తగ్గలేదు. లక్ష రూపాయలకే ఓ మధ్య తరగతి కుటుంబానికి సరిపడేలా కారును తీసుకొస్తున్నామని ప్రకటించారు. అన్నట్టుగానే 2008లో జనవరి 10న ఢిల్లీ ప్రగతి మైదాన్లో జరిగిన ఆటో ఎక్స్పోలో తన కలల కారును ఆవిష్కరించారు. అదే టాటా నానో తొలి చూపులోనే ఆ కారు ఆకట్టుకోగలిగింది. అత్యంత చవకైన కారుగా అంతర్జాతీయ స్థాయిలో నానో వార్తల్లో నిలిచింది. 1930ల్లో ఫోక్స్వ్యాగన్, 1950ల్లో ఫియట్ కార్ల తరహాలో మార్కెట్లో ఇది అందరి నోళ్లలోనూ నానింది. తమ ఇంటికి ఆహ్వానించేందుకు చాలా మంది బుకింగ్లు చేసుకున్నారు. కొంత మంది తమ ఇంట్లో కారు ఉన్నప్పటికీ, నానోపై ఇష్టంతో బుక్చేసుకున్నారు. 2009లో మార్కెట్లో విడుదల చేశారు. ముందుగా ప్రకటించినట్లే రూ.లక్షకే దానిని అందించారు. తొలి బ్యాచ్గా తయారైన లక్ష నానో కార్లను లాటరీ పద్ధతిలో అమ్మారు. అప్పటికే కార్ల సరఫరా కంటే డిమాండ్ అధికంగా ఉండటంతో లాటరీ పద్ధతిని ఎంచుకున్నారు. అయితే తయారీ ఖర్చు అధికమైనప్పటికీ.. అన్న మాట ప్రకారం దానిని రూ.లక్షకే అందించారు. రానురాను విడిభాగాల ఖర్చు పెరగడంతో కారు ధరను కూడా కంపెనీ పెంచింది. తదనంతర కాలంలో కారుకు క్రమంగా డిమాండ్ తగ్గడంతో ఉత్పత్తిని నిలిపివేశారు. క్రమంగా ఈ చిన్న కారు మార్కెట్లోకి రావడం బందైపోయింది. 2019లో నానో ప్రాజెక్టను కంపెనీ మూసివేసింది. అయితే నానో కారుపై తనకున్న మక్కువను రతన్ టాటా పలుమార్లు వెల్లడించారు. 2022 మే 19న నానో కారులో ముంబైలోని తాజ్ హెూటల్కు వెళ్లారు. ఇది భారతీయులందరికీ అందుబాటులో ఉండే కారు అని, పీపుల్స్ కారు అని తరచుగా చెప్పేవారు. కాగా, నానో ప్రయోగం విఫలమైందని ఒక ఇంటర్వ్యూలో ఆయన కూడా అంగీకరించారు. తాము చవకైన ధరకు మాత్రమే కారును తీసుకురావాలని అనుకోలేదు. అందరూ మెచ్చే, అందుబాటులో ఉండే కారును మేం తీసుకురావాలని అనుకున్నామని చెప్పారు.

## నేషనల్ కాన్ఫరెన్స్ ఎల్పీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవం



నేషనల్ కాన్ఫరెన్స్ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నవాయ్ సుబహ్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. శ్రీగుఫ్వారా బిజ్బెహర్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే బషీర్ వీరే ఈ విషయాన్ని వెల్లడించారు. ఒమర్ అబ్దుల్లాను సీఎం పదవికి ఎన్నుకోవడం తమకు ఎమోషన్ మూమెంట్ అని మరో నేత సల్మాన్ సాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటామన్నారు. జమ్మూ కశ్మీర్కు బలమైన, శక్తివంతమైన నాయకత్వం అవసరమని.. ఒమర్ అబ్దుల్లా కంటే గొప్పవారు ఎవరూ ఉండరని తానుకోవడం లేదని హస్నైన్ మసూది పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్టికల్ 370 పునరుద్ధరణకు కృషి చేస్తామన్నారు. ఎన్సీ తన పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేస్తామన్నారు. ఫరూక్ అహ్మద్ షా మాట్లాడుతూ ప్రజలు నేషనల్ కాన్ఫరెన్స్పై విశ్వాసం చూపించారన్నారు. 2019 ఆగస్టులో తొలగించిన హక్కుల కోసం నేషనల్ కాన్ఫరెన్స్ పోరాటం కొనసాగుతుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై దృష్టి పెడతామని జావేద్ బేగ్ పేర్కొన్నారు. ప్రజలు ఎన్సీకి ఓటు వేసి.. 2019 నాటి బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్పష్టంగా తిరస్కరించారన్నారు. జమ్మూ కశ్మీర్లోని ప్రతి అంశాన్ని బీజేపీ నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు వారిని ఓటుతో ఓడించారన్నారు.

## 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయండి




**తిరువనంతపురం:** దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేరళ కోరింది. ఈ ప్రతిపాదన అప్రజాస్వామ్యమని ఆరోపించింది. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. కేరళ అసెంబ్లీ ఈ మేరకు గురువారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. కేరళ సీఎం పినరయి విజయన్ తరపున ఆ రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ఎంబీ రాజేష్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన దేశంలోని సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. 'ఈ ప్రతిపాదన అప్రజాస్వామికం. దేశంలోని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైవిధ్యాలను దెబ్బతీసే ప్రయత్నం. ఖర్చులను తగ్గించడానికి, సులభతరమైన పాలనను నిర్ధారించడానికి సులభమైన మార్గాలున్నాయి. రాజ్యాంగంలోని ప్రధానమైన సమాఖ్య నిర్మాణాన్ని నాశనం చేయడం, ప్రజల హక్కులను సవాలు చేయడం, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక స్వపరిపాలన హక్కులను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదన ఉంది' అని అన్నారు. కాగా, 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన అధికార కేంద్రీకరణకు దారితీస్తుందని మంత్రి ఎంబీ రాజేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కేంద్రీకృత, ఏకీకృత పరిపాలనా వ్యవస్థను అమలు చేయడానికి బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఎజెండాలో ఇది ఒక భాగమని ఆయన ఆరోపించారు. మరోవైపు కేరళ అసెంబ్లీలో బీజేపీకి ఒక్క శాసనసభ్యులైనా లేరు. అలాగే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదనకు వ్యతిరేకంగా తీర్మానం చేసిన మొదటి రాష్ట్ర అసెంబ్లీగా కేరళ నిలిచింది.

# ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..



**చెన్నై:** లక్షద్వీప్, ఆగ్నేయ అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది మరింత బలపడి రానున్న రెండు రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశముందని తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పది జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. చెన్నై, తిరుప్పూర్, తంజావూరు, కోయంబత్తూర్, రాణిపేట తదితర జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశముంది. అలాగే, ఐదు జిల్లాలకు ఈ నెల 12వ తేది ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. తిరునల్వేలి, కన్నియాకుమారి, తూత్తుకుడి, రామనాథపురం, తెన్కాశి తదితర జిల్లాల్లో ఈ నెల 12వ తేది భారీ నుంచి అతి భారీవర్షాలు కురువనున్నాయి. 13వ తేది తంజావూరు, తిరువారూరు, నాగపట్టణం, మైలాడుదుర్రై, అరియలూరు, పెరంబలూరు తదితర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినట్లు భారత వాతావరణ కేంద్రం తెలియజేసింది.

## ఆమె అడుగు పెట్టడంతోనే కాంగ్రెస్కు ఓటమి.. వినేష్ ఫోగట్పై బ్రిజ్ సంచలన వ్యాఖ్యలు



**చండీగఢ్:** హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి ఆ పార్టీ ఎమ్మెల్యే, స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగటే కారణమని డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వినేష్ వల్లే కాంగ్రెస్ పార్టీ సర్వ నాశనమైందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్లో ఉండటమే హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమని పేర్కొన్నారు. "వో జహా జహా జాయేగీ, సత్యనాష్ హెూగా (ఆమె ఎక్కడికి వెళ్లినా విధ్వంసమే)" అని విమర్శించారు. తన పేరు వాడుకుని వినేష్ జులానా సీటు నుంచి గెలుపొందారని, అందుకే తాను గొప్ప వ్యక్తినని పేర్కొన్నారు. "చాలా మంది %దీజీపీ% అభ్యర్థులు 'జాట్' జనాభా అత్యధికంగా ఉన్న స్థానాల్లో గెలిచారు. ఆందోళనలు చేసిన రెజ్లర్లు హరియాణాకు చెందిన హీరోలు కాదు. జూనియర్ రెజ్లర్లందరికీ కూడా వారు విలన్లే. వినేష్ గెలవడానికి నా పేరు వాడుకున్నారు. అందుకు నేను కారణమంటే నాకంటే గొప్ప వ్యక్తి ఎవరు. కానీ ఆమె గెలిచిం కాంగ్రెస్ను ఓడించింది" అని బ్రిజ్ భూషణ్ అన్నారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలలో జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వినేష్ గెలిచిన కొన్ని గంటల తరువాత బ్రిజ్ భూషణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో వినేష్ ఫోగట్, తోటి రెజ్లర్ బజరంగ్ పునియాతో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్లో చేరారు. అనంతరం కాంగ్రెస్.. వినేష్కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది.

**వివాదమిదే..**

గతేడాది వరకు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్.. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే చీఫ్గా ఉన్న సమయంలో మహిళా రెజ్లర్లపై బ్రిజ్ భూషణ్.. లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడ్డారని.. రెజ్లర్లు సంచలన ఆరోపణలు చేశారు. ఇక వినేష్ ఫోగట్ సహా అగ్రస్థాయి రెజ్లర్లు దేశ రాజధాని ఢిల్లీతోపాటు వివిధ రాష్ట్రాల్లో నిరసనలు, ఆందోళనలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అప్పుడు బీజేపీ తరఫున ఎంపీగా ఉన్న బ్రిజ్ భూషణ్పై చర్యలకు పోలీసులు, ప్రభుత్వాలు వెనుకాడటంతో కోర్టులను ఆశ్రయించగా.. ఆయనపై కేసులు నమోదు చేయాలని కోర్టులు ఆదేశాలు జారీ చేశాయి. దీంతో ఆయనను డబ్లూఎఫ్ఐ చీఫ్ పదవి నుంచి తప్పించి కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఆయనపై కేసులు విచారణ దశలో ఉన్నాయి.

## ఎన్సీకి నలుగురు స్వతంత్రుల మద్దతు..



**శ్రీనగర్ :** జమ్ముకశ్మీర్ ంంంంఅసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచిన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ)కి నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతిచ్చారు. దీంతో జమ్ముకశ్మీర్లో మెజారిటీ పార్టీగా రాణించింది. కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీపై ఆధారపడకుండా సొంత బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయికి చేరింది. 90 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్సీ 42 సీట్లు, కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు గెలుచుకున్నాయి. దీంతో కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లా సన్నద్ధమయ్యారు. కాగా, స్వతంత్ర ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్యారే లాల్ శర్మ, సతీష్ శర్మ, చౌదరి మహ్మద్ అక్రమ్, డాక్టర్ రామేశ్వర్ సింగ్ తాజాగా ఎన్సీకి తమ మద్దతు ప్రకటించారు. దీంతో అసెంబ్లీలో మెజారిటీ మార్క్ అయిన 46 స్థానాలకు ఎన్సీ బలం పెరిగింది. ఈ నేపథ్యంలో కేవలం ఆరు స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సభ్యుల సపోర్ట్ లేకుండానే ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్సీకి వీలుంది. దీంతో జమ్ముకశ్మీర్లో కాంగ్రెస్ పరిస్థితి మరింత దిగజారనున్నది. మరోవైపు జమ్ము ప్రాంతంలో ఆధిపత్యం ప్రదర్శించిన బీజేపీ ఊహించినట్లుగానే 29 సీట్లు గెలుచుకున్నది. ముగ్గురు స్వతంత్రుల మద్దతుతో ఆ పార్టీ సంఖ్యా బలం 32కు చేరింది. అయితే మెహబూబా ముఫ్తీ నేతృత్వంలోని పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) ఈ ఎన్నికల్లో కుప్పకూలింది. 2014లో 28 స్థానాలు గెలిచిన ఆ పార్టీ ఈసారి దారుణంగా మూడు సీట్లలో మాత్రమే గెలిచింది. దీంతో జమ్ముకశ్మీర్లో హంగ్ ఏర్పడితే కింగ్మేకర్ కావాలని భావించిన మెహబూబా ముఫ్తీ ఆశలు ఆవిరయ్యాయి.

## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల



**అమరావతి:** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసింది. రాష్ట్రాల అభివృద్ధి, మూల ధన వ్యయానికి ఊతమిచ్చేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని కేంద్రం భావిస్తోంది. కేంద్ర పనుల్లో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు కలిపి దాదాపు రూ.11 వేల కోట్లు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్కు రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు విడుదలయ్యాయి. అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేశారు. అక్టోబరు, 2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి మొత్తం రూ. 1,78,173 కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సాయం అందించడానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే నెలవారీ పన్నుల వాటా రూ.89,086.50 కోట్లు కాకుండా... ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసినట్టు కేంద్ర ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులోనే ఒక నెల ముందస్తు చెల్లింపు (అడ్వాన్స్ పేమెంట్)ను కూడా చేర్చినట్టు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పన్నుల వాటా రూపంలో రూ.7,211 కోట్లు దక్కనుండగా... తెలంగాణకు రూ.3,745 కోట్లు లభించనున్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ కు రూ.31,962 కోట్ల మేర పన్నుల వాటా కేటాయించారు. బీహార్ కు రూ.17,921 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,987 కోట్లు, మహారాష్ట్రకు రూ.11,255 కోట్లు, పశ్చిమ బెంగాల్ కు రూ.13,404 కోట్లు, రాజస్థాన్ కు రూ.10,737 కోట్లు, ఒడిశాకు రూ.8,068 కోట్లు పన్నుల వాటా రూపేణా దక్కనున్నాయి.

# రైతు భరోసా జాడా పత్తా లేదు

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నదాతలను కష్టాలను వెంటాడుతూనే ఉన్నాయి. రేవంత్ పరిపాలనలో రైతు కంటి నిండా నిద్రపోయే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత విద్యుత్ కోసం పోరాటం, రైతుబంధు కోసం పోరాటం, రుణమాఫీ కోసం పోరాటం.. ఇలా అనేక రకాలుగా అన్నదాతలు రోడ్డెక్కుతూనే ఉన్నారు. చివరకు వరద పాలైన పంటలకు నష్ట పరిహారం చెల్లించడంలో కూడా రైతులను రేవంత్ ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని.. వంచనతో మళ్లీ రేవంత్ సర్కార్ ముంచిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే.. వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయం అని మండిపడ్డారు. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు.. వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా..?



అని కేటీఆర్ నిలదీశారు.

పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేసారు..? ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎట్లా ఎగిరిపోయాయి..? 79,574 ఎకరాలకే కంటి తుడుపుగా పరిహారం ఇచ్చి మమ అనిపించడం దారుణం..! అపార నష్టంతో అల్లాడుతున్న రైతుల ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా..? మానవత్వం ప్రదర్శించలేరా..? 5.20 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం రిపోర్ట్ ఇచ్చింది నిజం కాదా..? ఇప్పుడు ఇంత భారీ కోతలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. పెట్టిన పెట్టుబడి కొట్టుకుపోయి.. రాళ్లు ఇసుక మేటలు వేసిన పొలాలను బాగుచేసుకోవడానికి మీరిచ్చే 10 వేలు ఏ మూలకూ సరిపోవు.. మరి అందులోనూ కుదింపులు చేయడం ఏమాత్రం సమంజసం కాదు..! అన్నదాత ఆపదలో వున్నప్పుడు ఆదుకోవడం.. ప్రభుత్వాల బాధ్యత..! ఆ బాధ్యత నుంచి తప్పించుకోకుండా నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి పరిహారం అందించండి..! రుణమాఫీలో దగా జరిగింది.. రైతు భరోసా జాడా పత్తా లేదు.. వరదలు ముంచెత్తి నష్టాల్లో.. కష్టాల్లో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవట్లేదు..! అన్నదాతపై ఎందుకీ వివక్ష..? అని రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.

# చిత్తు చిత్తుల బొమ్మ

-మొదటిపేజీ తరువాయి



ముగుస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావం నుంచే బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. దీంతోపాటు బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించింది. బతుకమ్మల నిమజ్జనానికి ఊళ్లలో ఉండే చెరువులతో పాటు హైదరాబాద్ వాసులు తమ సమీప నీటి వనరులను ఉపయోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాజ్‌భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సతీమణి సుధాదేవ్ పాల్గొన్నారు. గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సంబురాలు జరుపుకుంటుండడంతో పూల పండుగ విశిష్టతను అధికారులు గవర్నర్ దంపతులకు అధికారులు వివరించారు.

**బతుకు నిచ్చే పండగ బతుకమ్మ పండుగ**

తెలంగాణ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు మంత్రి సీతక్క బతుకమ్మ స్ఫూర్తితో ప్రకృతిని, చెరువులను కాపాడుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. చెరువులకు బతుకమ్మకు అవినాభావ సంబంధం ఉందని.. చెరువులు నిండితేనే మన పంటలు పండుతాయన్నారు. పంటలు పండుతేనే మనం పండుగ చేసుకోగలుగుతామన్నారు. అందుకే అందరమూ చెరువులను కాపాడుకుందామని చెప్పుకొచ్చారు. బతుకు నిచ్చే పండగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు.

వర్షాకాలం ముగుస్తున్న సమయంలో బతుకమ్మ పండుగను జరుపుకుంటామని తెలిపారు. చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. చప్పట్లతో ఆడుతూ గొంతెత్తి పాడటం వల్ల ఆనందం, ఆరోగ్యం కలుగుతాయన్నారు. ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చి పండుగ బతుకమ్మను ఘనంగా నిర్వహించుకుందామన్నారు. పూలను పూజిస్తూ, చెరువులను ఆరాధిస్తూ బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని మంత్రి సీతక్క వెల్లడించారు.

**కేటీఆర్ శుభాకాంక్షలు...**

తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని కేటీఆర్ అన్నారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగు నింపాలని కోరుకుంటున్నాని తెలుపుతూ ఆడబిడ్డలందరికీ కేటీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## స్క్రాప్ పాలసీ సిద్ధం చేసిన సర్కార్

-మొదటిపేజీ తరువాయి

భావిస్తోంది. అందుకు తగ్గట్టుగానే చర్యలకు ఉపక్రమిస్తోంది. ఒక్క హైదరాబాద్‌లో నాలుగు ఏర్పాటు చేస్తారు మిగతా 33 సెంటర్‌లను జిల్లాల్లో సిద్ధం చేస్తారు. ఈ సెంటరు ఒక్కొక్కటి ఏర్పాటుకు 8 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. 15 ఏళ్లు దాటిన వాహనాలను కచ్చితంగా స్క్రాప్ చేయాలనే రూల్ ఏమీ లేదని ప్రభుత్వం నుంచి వస్తున్న సమాచారం. వాహనదారులు ఇష్టపూర్వకంగానే చేసుకోవచ్చుట. అలాంటి వెహికల్స్ మళ్లీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే మాత్రం అదనంగా ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. దీన్ని గ్రీన్ ట్యాక్స్ పేరుతో వసూలు చేస్తారు. టూవీలర్స్‌ను తుక్కుగా మారిస్తే లైఫ్ ట్యాక్స్‌లో కనీసం వెయ్యి నుంచి ఆరేడు వేల వరకు రాయితీ పొంద వచ్చు. ఫోర్ వీలర్స్ అయితే 15 వేల నుంచి 50 వేల వరకు సబ్సిడీ వస్తుంది. కాలుష్య నియంత్రించేందుకు కేంద్రం ఈ స్క్రాప్ పాలసీ తీసుకొచ్చింది. ఇప్పటికే దీన్ని ఏపీ, గుజరాత్, యూపీ, కర్ణాటక రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. ఇప్పుడు తెలంగాణలో కూడా అందులో చేరింది.ఎవరైనా వ్యక్తి తన బండిని 17 ఏళ్లుగా నడుపుతుంటే ఆ రెండేళ్లకు గ్రీన్ ట్యాక్స్ చెల్లించాలి. చెల్లింపు ఆలస్యమైతే ఫైన్ కూడా పడుతుంది. అదే ఆ బండి స్క్రాప్ చేస్తే రెండేళ్ల ట్యాక్స్ బెనిఫిట్ ఇస్తారు. జరిమానా నుంచి మినహాయింపు లభిస్తుంది. ఉదాహరణకు రూ.10 లక్షల కారు కొంటే రూ.1.30 లక్షలు లైఫ్ ట్యాక్స్ చెల్లించాలి. మీ వెహికల్‌ను స్క్రాప్ చేస్తే వచ్చే రాయితీ ఇందులో తగ్గిస్తారు. రాయితీ రూ.50 వేలు అనుకుంటే రూ.11.30 లక్షల నుంచి 50వేలు మినహాయించుకొని చెల్లించాల్సి ఉంటుంది. స్క్రాప్ సెంటర్‌కు వెళ్లి వాహనం ఇస్తే వాళ్లు ఓ సర్టిఫికేట్ ఇస్తారు. దానిని కొత్త వెహికల్ కొనేటప్పుడు చూపిస్తే రాయితీ వస్తుంది

## ఆస్తిగా కాపాడుకోవాల్సిన మూసీని డ్రైనేజీగా వదిలేశారు..

**ఉపముఖ్యమంత్రి భట్టి**

**హైదరాబాద్**



ఆస్తిగా కాపాడుకోవాల్సిన మూసీని డ్రైనేజీగా వదిలేశారు భట్టిఆస్తిగా కాపాడుకోవాల్సిన మూసీ నదిని డ్రైనేజీగా వదిలేశారని ఉప ముఖ్యమంత్రి విక్రమార్క అన్నారు. గర్భంలో నివసిస్తున్న వారిని పరివాహకానికి దూరంగా పంపించం. మూసీ పరివాహకానికి దగ్గరలోనే ప్రభుత్వ భూముల్లో ఇళ్లను నిర్మించి ఇస్తాం. పట్టాలు లేనివారిని కూడా ప్రభుత్వం ఆదుకుంటుంది. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన విద్యను అందిస్తాం. ఎన్ హెచ్ జి, మహిళా సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తాం అని తెలిపారు.

# త్వరలో మరో డీఎస్సీ, టెట్

హైదరాబాద్ : తెలంగాణలో త్వరలోనే టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే ఓ ఆూఅ ప్రక్రియ దాదాపు పూర్తి కాగా...వచ్చే నెలలో మరోసారి టెట్ ప్రకటన వెలువడనుంది. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం.. జనవరిలో టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉంటుంది. త్వరలోనే టెట్, డీఎస్సీ నోటిపికేషన్!

విద్యాశాఖలోని టీచర్ల ఖాళీలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటికే 11,062 పోస్టుల భర్తీకి సంబంధించి దాదాపు ప్రక్రియ పూర్తి కావొచ్చింది. వీరందరికీ నియామకపత్రాలను కూడా అందజేయనున్నారు. త్వరలోనే పని చేసే ప్రాంతాలను కూడా ఖరారు చేయనున్నారు. ఇదిలా ఉంటే? మరికొన్ని ఖాళీలను గుర్తించి? వాటిని కూడా భర్తీ చేయాలని సర్కార్ భావిస్తోంది.కొద్ది నెలల కిందట అసెంబ్లీ వేదికగా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసింది. ఇందులో భర్తీ చేసే ఉద్యోగాలతో పాటు నెలలను కూడా వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ముఖ్యమైన వివరాలను ఇక్కడ చూద్దాం?.

త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ - ముఖ్యమైన అంశాలు:

విద్యాశాఖలోని మరికొన్ని టీచర్ ఖాళీల భర్తీకి తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్ లో ఏమైనా ఖాళీలు ఉంటే? వాటిని కలిపి కొత్త నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది.

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం? వచ్చే నెల(నవంబర్)లో టెట్ నోటిఫికేషన్ రావాల్సి ఉంటుంది. టెట్ రాత పరీక్షలు వచ్చే ఏడాది జనవరిలో నిర్వహిస్తారు.

ఇక డీఎస్సీ నోటిఫికేషన్ కు సంబంధించిన ప్రకటన ఫిబ్రవరి 2025లో ఇస్తారు.

అప్లికేషన్ల స్వీకరణ తర్వాత ఏప్రిల్ 2025లో పరీక్షలు నిర్వహిస్తారు.

ఈ కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ లో 5 నుంచి 6వేల మధ్య టీచింగ్ ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంటుంది.

ఈ నోటిఫికేషన్ తర్వాత ఏప్రిల్ నెలలోనే మరోసారి టెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

మరోవైపు ఈ ఏడాది ఇచ్చిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో భాగంగా 10,006 మంది టీచర్లకే బుధవారం నియామక ఉత్తర్వులు ఇచ్చారు. వీరంతా త్వరలోనే విధుల్లో చేరనున్నారు. వీరి పోస్టింగులకు సంబంధించి ఇప్పటికే విద్యాశాఖ కసరత్తు షురూ చేసింది. దసరా తర్వాత వీరంతా విధుల్లో చేరుతారు. ఇక ఈ నోటిఫికేషన్ లో 1056 టీచర్ పోస్టుల భర్తీకి బ్రేక్‌పడింది. కోర్టు కేసుల కారణంగా ప్రక్రియ నిలిచిపోయింది. ఈ పోస్టుల విషయంపై విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## నార్సింగిలో డిమాండ్ మాములుగా లేదుగా...

హైదరాబాద్ : ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం తర్వాత హైదరాబాద్ భూములకు రెక్కలొచ్చాయి. చూస్తుండగానే, ఎకరం వంద కోట్లు దాటేసింది. ముఖ్యంగా నార్సింగి ఏరియా అంటే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బంగారు గని. ఇప్పుడు అక్కడ వంద కోట్లు ఇచ్చినా ఎకరం భూమి దొరకదు. మూడేళ్లలో 30 వేల కుటుంబాలు ఈ ఏరియాకు షిఫ్ట్ అయ్యారంటే అర్థం చేసుకోండి డిమాండ్ ఏ రేంజ్‌లో ఉందో. అలాంటి ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉంటే పొలిటీషియన్స్ ఊరుకుంటారా? ఫ్యూచర్‌ని ముందే ఊహించి పదేళ్ల క్రితమే పట్టుబట్టి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి కమర్షియల్ ప్లాట్ 5 ఎకరాలకు ఎసరు పెట్టారు. అనుకున్నది అనుకున్నట్లు సక్సెస్ అయ్యారు. అన్ని అనుమతులు వచ్చాయి. 38 అంతస్తుల కమర్షియల్, మల్టిప్లెక్స్ బిల్డింగ్ నిర్మాణం మొదలైంది. సర్వే నెంబర్ 205లో జరిగిన అక్రమాలపై ఆరా తీస్తే, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, క్రెడాయికి చెందిన కాశం రాజేశ్వర్, వంశీరాం సుబ్బారెడ్డి ఘనకార్యం బయటపడింది. గత ప్రభుత్వాలను మేనేజ్ చేసి స్పెషల్ జీవోలు ఇప్పించుకున్నా, చిన్న చిన్న తప్పిదాలతో టైటిల్ వివాదాలు కొనసాగుతున్నాయి. అయితే, అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ క్లియరెన్స్‌తో పొజిషన్‌లో ఉన్నవారిపై కేసులు పెట్టించి, హడావుడి అనుమతులతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. మరో మహిళా కలెక్టర్ ఇదే దారిలో వెళ్లి మరొకరికి రెండున్నర ఎకరాలు రాసి ఇచ్చారు. నార్సింగిలో అత్యంత విలువైన 66 ఎకరాల ప్రభుత్వ భూమి వెనుక ఉన్న లిటిగేషన్స్‌పై సంచలన విషయాలు వెలుగుచూశాయి. హైదరాబాద్‌లో 1960 నాటికి విస్తరించిన ప్రాంతం నుంచి 26 కిలోమీటర్ల దూరం వరకు ఎవరికీ భూమి అసైన్డ్ చేయరాదని ఆనాటి ప్రభుత్వం జీవో (1122 ఆఫ్ 1961) విడుదల చేసింది. అందులో నార్సింగి గ్రామం పేరు కూడా ఉంది. అయితే బీ మోహన్ లాల్ అనే ఫ్రీడమ్ ఫైటర్‌కి పొలిటికల్ సఫరర్స్ కోటాలో 1962లో 10 ఎకరాల భూమి (ప్రొసీడింగ్ నెం. ఏ9/1525/61)ని కేటాయించారు. ఈ కేటాయింపులు అక్రమమని జీవో 1122కి విరుద్ధంగా భూమి కేటాయించారని జాయింట్ కలెక్టర్ రివ్యూ చేసి కేటాయించిన భూమిని 1982లో రద్దు (ప్రొసీడింగ్ నెం. డీ1/1031/79 ) చేశారు. అయితే, 1978లోనే జీవో నెంబర్ 1409తో నార్సింగి గ్రామం భూములను అసైన్డ్ చేయవచ్చని జీవో ఇచ్చారు. తర్వాత తమ భూమి రద్దు చేశారని జాయింట్ కలెక్టర్ ఆర్డర్‌పై సీసీఎల్ఏ వద్దకు అప్పీల్ (బీసీడబ్ల్యూ/4218/1993)కు వెళ్లారు బాధితులు. 1996లో సీసీఎల్ఏ కమిషనర్, జాయింట్ కలెక్టర్ ఆర్డర్స్‌ని సమర్థిస్తూ అది ప్రభుత్వ భూమిగా ప్రకటించారు. 1961 నుంచి 1978 మధ్య కేటాయించిన భూములు చెల్లవని జాయింట్ కలెక్టర్ ఆర్డర్స్‌ను సీసీఎల్ఏ సమర్థించింది. అదంతా ప్రభుత్వ భూమిగా ప్రకటించింది.

## ఏపీ కేడర్‌కు ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్!

-మొదటిపేజీ తరువాయి

రేవంత్‌రెడ్డికి కేంద్రం షాక్ ఇచ్చింది. తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయించింది. ఈ మేరకు ఆయా అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, వాకాటి కరుణ, మల్లెల ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో 16లోగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.

ఐపీఎస్‌లు అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మొహంతిని కేంద్రం ఆదేశించింది. ఏపీ, తెలంగాణ కేడర్ విభజనపై కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇదిలా ఉండగా.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జీహెచ్‌ఎంసీ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఆమెకే ఐదు కీలక పోస్టులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. తాజా కేంద్రం నిర్ణయంతో ఆమె ఏపీకి వెళ్లనున్నారు. ఇది సీఎం రేవంత్‌రెడ్డికి ఓ విధంగా షాక్ అనే చెప్పాలి.

ప్రస్తుతం ఆమ్రపాలి కాటా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, రొనాల్డ్ రోస్ విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. వారితో పాటు వాణీప్రసాద్, వాకాటి కరుణ, మల్లెల ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

మొత్తం 11 మంది అధికారులు తెలంగాణ కేడర్ కావాలంటూ కేంద్రాన్ని కోరారు. కానీ వారి విజ్ఞప్తిని తిరస్కరించింది. అధికారులు అందరూ సొంత రాష్ట్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ... వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపించింది.

## బీజేపీ కార్యాలయానికి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మనుమరాలి పెళ్లికి కిషన్ రెడ్డిని ఆహ్వానించేందుకు వెళ్లిన మల్లారెడ్డి**

**కేంద్రమంత్రికి ఆహ్వాన పత్రికను అందించిన మల్లారెడ్డి**

**రేవంత్ రెడ్డి, చంద్రబాబులకూ ఇంతకుముందే ఆహ్వాన పత్రిక అందజేత**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. తన మనుమరాలి పెళ్లికి కేంద్రమంత్రిని ఆహ్వానించేందుకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లారు. కిషన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నారని తెలియడంతో తన అల్లుడు మర్రి రాజశేఖరరెడ్డితో కలిసి ఆయన నేరుగా అక్కడకు వెళ్లి పెళ్లి పత్రికను అందించారు. తన మనుమరాలి పెళ్లికి రావాలని ఆహ్వానించారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మల్లారెడ్డి వారికి కూడా ఆహ్వాన పత్రికను అందించారు.

## రతన్ టాటా మృతి యావత్ దేశానికి తీరని లోటు : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : ప్రముఖ పారిశ్రామిక వేత్త, గొప్ప మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. వారి నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆయన ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు రేవంత్ రెడ్డి.

## ఎస్సీ వర్గీకరణ తర్వాతే గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించాలి



హైదరాబాద్ : ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ప్రస్తుతం కొనసాగుతున్న నియామకాలకు ఎస్సీ వర్గీకరణ వర్తింపజేస్తామని కాంగ్రెస్ సర్కార్ స్పష్టమైన ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేసి, కమిషన్ల పేరుతో జాప్యం చేసి, ఉన్న ఉద్యోగాలను కొల్లగొడుతాం అంటే మాదిగ జాతి ప్రజలు ఊరుకోరు అని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 పోస్టులకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే తమ బిడ్డలు పదేండ్లు నష్టపోతారని, ఐఏఎస్‌లుగా అవకాశాలు కోల్పోతారని మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకూ వర్గీకరణ చేస్తామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి రిజర్వేషన్లు వర్తింపజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారని మందకృష్ణ గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి మరిచారు. వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ పోస్టులు భర్తీ చేశారు. గ్రూప్-1 పోస్టులకు వర్గీకరణ వర్తింపజేయాలి. వర్గీకరణ తర్వాతే గ్రూప్-1 మెయిన్స్, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలు నిర్వహించాలి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ 2 నెలల్లో పూర్తి చేయాలని, అప్పటి వరకు కొత్తగా నోటిఫికేషన్లు జారీ చేయొద్దని రేవంత్ ఆదేశించారు. గ్రూప్-1, 2, 3 పరీక్షలు కూడా రెండు నెలలు ఆపి, రిజర్వేషన్లు పూర్తయ్యాకే పరీక్షలు నిర్వహించాలి. వర్గీకరణ చేయకుండా పరీక్షలు నిర్వహిస్తే ఉద్యమిస్తామని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు.

## సంపాదకీయం

# కాంగ్రెస్ పరాన్న జీవేనా

హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి శరాఘాతంగా మారాయి. లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓ 30 పార్టీలతో జతకట్టి 'ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ పేరుతో కూటమిని కట్టి భారతీయ జనతా పార్టీని కొంత మేర నిలువరించగలిగింది. అంతే తప్ప బీజేపీ సారథ్యంలోని 'నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ విజయాన్ని మాత్రం అడ్డుకోలేకపోయింది. పదేళ్లలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను చూస్తే బీజేపీతో ముఖాముఖి ఒంటరిగా తలపడ్డ అనేక సందర్భాల్లో ఓటమి పాలవుతూ వస్తోందని అర్థమవుతోంది.తాజాగా జరిగిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒంటరిగా బీజేపీని ఢీకొట్టలేక హర్యానాలో చతికిలపడగా.. జమ్ము-కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌తో జతకట్టి గెలుపును సొంతం చేసుకుంది. ఇంకా లోతుగా వెళ్తే.. ఇక్కడ బీజేపీతో కాంగ్రెస్ నేరుగా తలపడ్డ చోట్ల కమలదళానిదే పైచేయి. కాంగ్రెస్ పోటీ చేసిన 39 సీట్లలో కేవలం 6 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది. కాంగ్రెస్ గెలిచిన సీట్లలో ఒక్కటి కూడా హిందూ జనాభా ఎక్కువగా ఉన్న సీటు లేదు. గెలిచిన అభ్యర్థుల్లో ఒక్కరు కూడా హిందువు లేరు. దీన్ని బట్టి ఆ కొన్ని సీట్లు కూడా నేషనల్ కాన్ఫరెన్స్ పుణ్యమే అని స్పష్టమవుతోంది.హర్యానాలో జాట్-దళిత-మైనారిటీ కాంబినేషన్‌తో ఒంటరిగా గెలుపొందాలని చేసిన ప్రయత్నం చాలావరకు కలిసొచ్చినా.. జాటేతర వర్గాలు బీజేపీ వైపు ఏకీకృతం కావడంతో అనుకున్నది సాధించలేకపోయింది. కనీసం ఆమ్ ఆద్మీ పార్టీ, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, బహుజన్ సమాజ్ పార్టీలలో ఏ ఒక్క పార్టీతో పొత్తు పెట్టుకున్నా పరిస్థితి మరోలా ఉండేదని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఎందుకంటే బీజేపీ, కాంగ్రెస్ సాధించిన ఓట్ల శాతంలో వ్యత్యాసం 1 శాతం కంటే తక్కువే. బీజేపీ 39.94% ఓట్లతో 48 సీట్లు గెలుపొందగా, కాంగ్రెస్ 39.09% ఓట్లు సాధించినప్పటికీ 37 సీట్లకే పరిమితం కావాల్సి వచ్చింది. ఆప్ (1.79%), బీఎస్పీ (1.82%), ఐఎన్ఎల్డీ (1.14%) ఓట్లు సాధించాయి. అనేక నియోజకవర్గాల్లో గెలుపోటముల మధ్య తేడా వందల్లోనే ఉంది. ఈ పరిస్థితుల్లో ఏ ఇతర పార్టీతో జతకట్టినా కాంగ్రెస్ అధికారం సాధించగలిగేదని స్పష్టమవుతోంది. జాతీయస్థాయిలో బీజేపీని ఓడించడమే ఏకైక లక్ష్యంగా 30 పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన కాంగ్రెస్, అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో కొన్నిచోట్ల మాత్రం "తాను మాత్రమే గెలవాలి.. మరొకరికి భాగం ఉండరాదు" అన్నట్టుగా వ్యవహరించింది. తనకు తగిన బలం లేదు అనుకున్న రాష్ట్రాల్లో మాత్రమే స్థానికంగా బలంగా ఉన్న ప్రాంతీయపార్టీలతో జట్టుకట్టి పోటీ చేస్తోంది.గతంలో జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో బీజేపీతో కాంగ్రెస్ నేరుగా తలపడి ఓటమిపాలైంది. ఉత్తరాదిన హిమాచల్‌లో మాత్రమే గెలుపొందగలిగింది. తెలంగాణలో విజయం సాధించినప్పటికీ.. అక్కడ పోటీపడింది కేవలం బీజేపీతో మాత్రమే కాదు. అప్పటి వరకు తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితితో తలపడి ముక్కోణపు పోటీలో 39% ఓట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. ఈ లెక్కన చూస్తే బీజేపీతో నేరుగా తలపడడంలో కాంగ్రెస్ తడబడుతోందని స్పష్టమవుతోంది. ఓ ఇద్దరు ముగ్గురిని వెంటేసుకుని వెళ్తేనో.. లేకపోతే ముక్కోణపు పోటీ లేదా బహుముఖ పోటీ ఉన్నప్పుడో కాంగ్రెస్ విజయాలు సాధించగల్గుతోంది. హిందీ హార్ట్‌ల్యాండ్‌గా పేరుగాంచిన ఉత్తరాది రాష్ట్రాల్లో ఆ పార్టీ నేటికీ పట్టు సాధించలేకపోతోంది. గత పదేళ్లలో చత్తీస్‌గఢ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అధికారం అందినా ఐదేళ్ల తర్వాత రెండోసారి గెలుపొందలేకపోయింది.ఉత్తరాది రాష్ట్రాల్లో పట్టు సాధిస్తే తప్ప జాతీయ రాజకీయాల్లో విజయాలు సాధించలేమని ఆ పార్టీ వ్యూహకర్తలకు తెలుసు. 90వ దశకం నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ సారథ్యంలో 3 సార్లు ప్రభుత్వాలు ఏర్పడినా.. వాటిలో ఒక్కసారి కూడా పూర్తి మెజారిటీతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది లేదు. పీవీ నరసింహారావు సైతం పూర్తి మెజారిటీ లేని ప్రభుత్వాన్ని ఐదేళ్ల పాటు నడపగా.. తర్వాత మన్మోహన్ సింగ్ హయాంలో కూడా యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ పేరుతో సంకీర్ణ ప్రభుత్వాలే ఏర్పాటయ్యాయి. ఇదే సమయంలో భారతీయ జనతా పార్టీ మాత్రం నానాటికీ బలపడుతూ హిందీ రాష్ట్రాల్లో గట్టి పట్టు సాధిస్తూ ముందుకు కదులుతోంది. గత మూడున్నర దశాబ్దాల్లో బీజేపీ 2 పర్యాయాలు సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ మార్కు దాటింది. ఈసారి కాస్త 30కి పైగా పార్టీలతో ఏర్పడ్డ ఇండి-కూటమిని ఎదుర్కోవడంలో కాస్త తడబడాల్సి వచ్చింది.గత ఏడాది 34 పార్టీలతో ఏర్పాటైన ఇండి-కూటమి అనేక రాష్ట్రాల్లో కలిసి పోటీ చేసినప్పటికీ.. 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కాంగ్రెస్ ఒంటరిగానే బీజేపీని ఢీకొట్టింది. వాటిలో దక్షిణాదిన కర్ణాటకలో మాత్రమే నేరుగా బీజేపీతో తలపడగా, మిగతా రాష్ట్రాల్లో స్థానిక ప్రాంతీయ పార్టీలు, కూటములతో తలపడింది. కర్ణాటకలో బీజేపీ మీద, తెలంగాణలో బీఆర్ఎస్ మీద మెరుగైన ఫలితాలు సాధించింది. కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని కూటమి 20కి 18 చోట్ల గెలుపొందింది. తమిళనాడులో మిత్రపక్షం ద్రవిడ మున్నేట్ర కళగం తో కలిసి గణనీయమైన సంఖ్యలో సీట్లు సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయింది.ఇక, ఉత్తరాది రాష్ట్రాల్లో.. బిహార్, జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, జమ్ము-కాశ్మీర్‌లో స్థానికంగా బలంగా ఉన్న మిత్రపక్ష ప్రాంతీయ పార్టీలపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చింది. బెంగాల్‌లో కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేసినా ఆ రాష్ట్రంలో ప్రధాన పోరు తృణమూల్ కాంగ్రెస్ (ఒటిఅ), బీజేపీ మధ్యనే సాగింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ)తో జట్టుకట్టినా, ఆ స్నేహం పంజాబ్‌లో అమలు కాలేదు. అయితే కొన్ని చోట్ల ఈ కూటములు, పొత్తులు ఫలించి కాంగ్రెస్ సీట్ల సంఖ్య పెరగడానికి దోహదపడ్డాయి. మహారాష్ట్రలో శివసేన (ఉద్దవ్ బాల్ ఠాక్రే వర్గం), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్ వర్గం)తో కలిసి కొన్ని సీట్లు, యూపీలో సమాజ్‌వాదీ పార్టీతో కలిసి కొన్ని కాంగ్రెస్ ఖాతాలో అదనంగా చేరాయి.హర్యానా ఎన్నికల ఫలితాల అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవిగా మారిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 99 సీట్లలో సగం వరకు మిత్రపక్షాల బలంతోనే వచ్చాయని సూత్రీకరించారు. అయితే మిత్రపక్షాలు కాంగ్రెస్‌పై ఆధారపడిన రాష్ట్రాల్లో వారి ఎన్నికల నౌకలు మునిగిపోయాయాని తెలిపారు. కాంగ్రెస్ ఎంత పరాన్నజీవి అంటే అది తన సొంత మిత్రులను మింగేస్తుందని మోదీ విరుచుకుపడ్డారు. "తన గెలుపు కోసమే పొత్తు.. తాను ఒంటరిగా గెలిచేలా ఉంటే ఎవరూ వద్దు" అన్నది కాంగ్రెస్ విధానంగా కనిపిస్తోంది. అదే ఇప్పుడు ఆ పార్టీని వరుస ఓటములతో ముంచేస్తోంది.

# బాలికల హక్కుల పరిరక్షణకు సన్నద్ధమేనా!




అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించ బడుతోంది. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది.ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కెనడా తన తీర్మానంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అధికారికంగా ప్రతిపాదించింది. కెనడా మహిళామంత్రి రోనా అంబ్రోస్ ఈ తీర్మానాన్ని స్పాన్సర్ చేసిందిబీ 2011, డిసెంబరు 19న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 2012, అక్టోబరు 11న తొలి అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఆమోదించే తీర్మానానికి ఓట్లు వేయగా, అధికారికంగా బాలికా దినోత్సవం గుర్తించబడిందిని తీర్మానం పేర్కొంది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్, 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది. 2012, అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం జరుపబడింది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతున్నది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపు కుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.వాషింగ్టన్ లోని యునైటెడ్ స్టేట్స్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 2014లో అందించిన వివరాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 62 మిలియన్లకు పైగా బాలికలకు విద్య అందడంలేదు. ప్రపంచవ్యాప్తంగా 5 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు, అదే వయస్సు గల అబ్బాయిల కంటే 160 మిలియన్ గంటలకుపైగా ఇంటి పనుల కోసం తమ సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా, నలుగురిలో బాలికల్లో ఒకరికి 18 ఏళ్ళకంటే ముందుగానే వివాహం జరుగుతోంది. 2016, అక్టోబరు 11న, ఐక్యరాజ్యసమితి వుమెన్ గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మా వాట్సన్, బలవంతపు బాల్య వివాహాలను అంతం చేయాలని ప్రపంచ దేశాలను, కుటుంబాలను కోరింది. చైనా మొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిల పట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా... అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవు తున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం... చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది.బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవు తున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది.ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగు తున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికి అధిక రాష్ట్రాల్లో 40%నికి పైగా పదో తరగతి కంటే ముందే బడి మాని వేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగు పెడుతున్నారు. బాలికల సంఖ్య 41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తి స్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణ మించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవర పరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యాత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలో వున్న 20 దేశాల్లో మన దేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా, రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు.బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక... "బేటీ బచావో బేటీ పడావో" స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరువ వుతున్నది. ఎంతోమంది ఆడ పిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవు తున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణ హత్యలు. గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు.సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాట పడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచు కోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు మరియు జీవిత వాస్తవాలను గురించి తెలుసు కోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం మరియు కట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందడానికి మరియు జీవితంలో అన్ని సవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్ళాలి. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేదింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# శివశక్తి స్వరూపమే దుర్గామాత

సృష్టియందు గల చరాచర వస్తువులన్నిటి యందు మానవాతీత మైన, అనిర్వచనీయ మైన, అవ్యక్త మైన, చైతన్య వంతమైన, ఏదో తెలియని ఒక మహా అద్భుత శక్తి ఒకటి దాగి ఉంది. ఈ సృష్టి యందుగల జ్యోతిర్మండల, గాలి, నిప్పు , నీరు, భూమి ఇవన్ని మానవ నిర్మితాలు మాత్రము కావు అన్నది అందరూ ఆమోదించే విషయం. ఆశక్తినే మహేశ్వరిశక్తి గాను, పరాశక్తి గాను, జగన్మాత శక్తి గాను పలు రూపాల్లో పిలుస్తూ ఉపాసిస్తూ ఉంటారు. ఈశక్తి లేకుంటే శివుడైనా ఏమి చెయ్యలేడని శివునియొక్క శక్తి రూపమే "దుర్గ" యని ఆది శంకరాచార్యులు అమృత వాక్కులో పేర్కొన్నారు. ఈ అమ్మవారు రాత్రిరూపం గలది అని పరమేశ్వరుడు పగలు రూపం గలవాడు అని ఈ దేవిని రాత్రి సమయాల్లో అర్చిస్తే సర్వ పాపాలు నాశన మౌతాయని సమస్త కోరికలు సిద్ధిస్తాయని మత్స్యపురాణం తెలియ చేస్తున్నది. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి దేవీ నవరాత్రులు జరుపు కుంటారు. ఎనిమిదవ రోజు.. అంటే ఆశ్వయుజ అష్టమి దుర్గాష్టమి లేదా మహాష్టమి పర్వదినం. ఈ నవరాత్రుల పుణ్య దినాలలో ఏనోట విన్నా ఈ దుర్గాసప్తశతి శ్లోకం వింటూ ఉంటాము. "సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధకే, శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే"... మహాష్టమి నాడు 64 యోగినులను, దుర్గాదేవి రూపాలైన అష్ట నాయికలను అర్చిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బ్రాహ్మణి, మహేశ్వరి, కామేశ్వరి, వైష్ణవి, వరాహి, నార్సింగి, ఇంద్రాణి, చాముండి - అనే ఎనిమిది శక్తి రూపాలను కొలుస్తారు. రక్తబీజగా పూజిస్తారు. దుర్గాష్టమి నాడు దుర్గాదేవిని పూజిస్తే ఈతి బాధలు తొలగి పోతాయని విశ్వాసం. నవరాత్రుల్లోని తొలి మూడు రోజులు దుర్గా రూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను, తర్వాత మూడు రోజులు లక్ష్మీరూపాన్ని ఆరాధించి సిరి సంపదలను, చివరి మూడు రోజులలో సరస్వతి రూపాన్ని ఆరాధించి జ్ఞానాన్ని పొందాలని ఆధ్యాత్మిక నిపుణులు చెపుతారు. మొదటి మూడు రోజుల్లో దుర్గాదేవి పూజించలేని భక్తులు దుర్గాష్టమి, విజయ దశమి నాడు పూజ చేస్తే అష్టైశ్వర్యాలతో కూడిన సుఖ జీవితం లభిస్తుంది. రాక్షసుడు మహిషాసురుడిని కాళికా దేవీ సంహరించి నందుకు గుర్తుగా మనం ఈ నవరాత్రి వేడుకలు జరుపుకుంటాం. దుర్గాష్టమి రోజును ఆయుధాలకు, వాహనాలకు పూజ చేస్తారు. పాండవులు అరణ్యవాసం ముగించి, అజ్ఞాతవాసానికి వెళ్తూ జమ్మిచెట్టు కొమ్మల మధ్య తమ ఆయుధాలను దాచి వెళ్లారు. తిరిగి వచ్చిన తర్వాత అర్జునుడు జమ్మిచెట్టుపై దాచిన ఆయుధాలను తీసి, పూజించి, ఉత్తర గోగ్రహణ యుద్ధం చేశాడు. శత్రువులను జయించి విజయుడయ్యాడు. ఆయుధాలకు రక్షణ కల్పించిన జమ్మిచెట్టు పవిత్రతను సంతరించుకుంది. కనుకనే ఇప్పటికీ జమ్మిచెట్టుకు భక్తిగా పూజలు చేస్తారు. దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపిణి అమ్మవారు దుర్గా దేవి. ఈ రూపంలో అమ్మవారు దుర్గముడు అనే రాక్షసుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పంచ ప్రకృతి మహా స్వరూపాలలో దుర్గాదేవి మొదటిది. భవ బంధాలో చిక్కుకున్న మానవుడిని మాత అనుగ్రహించి మోక్షం ప్రసాదిస్తుంది. కోటి సూర్య ప్రభలతో వెలిగొందే అమ్మని అర్చిస్తే శతృబాధలు నశిస్తాయి. విజయం కలుగుతుంది. సకల గ్రహ బాధలు తల్లి నామం జపిస్తే తొలగి పోతాయి. ఆరాధకులకు అమ్మ శీఘ్ర అనుగ్రహ కారిణి, ఎర్రని బట్టలు పెట్టి, ఎర్ర అక్షతలు, ఎర్ర పుష్పాలతో అమ్మను పూజించాలి. దుర్గా సూక్తం పారాయణం చెయ్యాలి. " ఓం దుం దుర్గాయైనమ:" అనే మంత్రాన్ని పఠించాలి. పులగాన్నం నివేదనం చెయ్యాలి, దుర్గ, లలిత అష్టోత్తరాలు పఠించాలి. ఈ దినం "ఆయుధ పూజ లేక అస్త్రపూజ " చేయడం సాంప్రదాయం. ఈ రోజున వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడిన వారు అస్త్ర పూజ చేస్తారు. తమ వృత్తికి సంబంధించిన సామగ్రిని, ముఖ్యమైన పరికరాలను అమ్మవారి ఎదుట ఉంచి పూజ చేస్తారు. తమ పిల్లలకు తల్లిదండ్రులు ఇతర రోజుల కంటే దుర్గాష్టమి లేదా విజయ దశమి రోజున విద్యాభ్యాసం చేయించడం ఉత్తమంగా భావిస్తారు. ఈ రోజుల్లో చిన్నారుల చేత "ఓంకారం" రాయించి విద్యాభ్యాసం చేయిస్తే చదువు బాగా వస్తుందని విశ్వసిస్తారు. వ్యాపారులు తమ షాపులు, వ్యాపార సంస్థలను పూవులతో అలంకరించుకుని దుర్గాదేవి పూజ చేసుకుంటారు. వాహనాలను శుభ్ర పరచుకుని పసుపు, కుంకుమ పూలతో అలంకరించుకుని పూజిస్తారు. నిమ్మకాయ, కొబ్బరికాయ, గుమ్మడి కాయలతో దిష్టి తీసి కొడతారు. కొత్తగా వ్యాపారం దుర్గాష్టమి, విజయ దశమి రోజుల్లో ఆరంభించడం శుభ సూచకంగా భావిస్తారు. సమీపంలోని అమ్మవారి ఆలయాలను సందర్శించడం చేయాలి. శక్తి కొలది గోమాతకు ఏదైనా గ్రాసం తినిపించి మూడు ప్రదక్షిణలు చేస్తే మంచిది.

### శరన్నవరాత్రులలో ప్రధానమైనది

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ నవమి వరకూ దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. నవరాత్రులలో చివరి రోజు.. అంటే ఆశ్వయుజ శుక్లపక్ష నవమిని "మహర్నవమి" అంటారు. "దుర్గాష్టమి", "విజయద శమి" లాగే "మహర్నవమి" కూడా అమ్మవారికి విశేషమైన రోజు. మహర్న వమి నాడు అమ్మవారిని "అపరాజిత"గా పూజిస్తారు. మహిషాసు రమర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. శరన్నవరాత్రులలో అత్యంత ప్రధానమైనది మహా నవమి. చివరి మూడు రోజులైనా అమ్మవారిని పూజించాలని దేవీ భాగవతంలో పేర్కొన బడింది. జగజ్జనని ఆరాధన తొమ్మిది రోజులు చేయడం శ్రేష్టం కాగా, చేయలేని వారు సప్తమి నుండి మూడు రోజులు త్రిరాత్ర వ్రతమని పూజలు చేస్తారు. అది కూడా కుదరని పక్షంలో మహా నవమి రోజైనా తప్పక అమ్మవారిని పూజించాలి. దసరా పూజలకు ఇదే ప్రధానం. విజయ దశమి పూజ అనేది పున: పూజ, ఉద్వాసన మాత్రమే అని నిర్ణయ సింధువులో స్పష్టంగా తెలియ జేయబడినది. కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్ మొదలైన ప్రదేశాల్లో మహర్నవమి రోజున "కన్యా పూజ" నిర్వహిస్తారు. నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిదిమంది కన్యా రూపాలు సంకేత పూర్వకంగా ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆ శక్తి స్వరూపాలను ఆరాధిస్తారు. అమ్మవారికి అభిషేకం చేసి ముఖాన కుంకుమ దిద్ది, కొత్త బట్టలు సమర్పిస్తారు. ఇంకొన్ని ప్రాంతాల్లో మహర్నవమి నాడు సువాసిని పూజ, దంపతి పూజ జరుపు కుంటారు.ఇతర రాష్ట్రాల్లో దుర్గాష్టమి రోజున ఆయుధ పూజ చేయగా కేరళ రాష్ట్రంలో మాత్రం మహర్నవమి నాడు ఆయుధ పూజ చేసే సంప్రదాయం కొనసాగుతోంది. క్షత్రియులు, కార్మికులు, వాహనదారులు, కులవృత్తులవారు ఆయుధపూజను నిర్వహిస్తారు. నవరాత్రులు ముఖ్యంగా మహర్నవమి సందర్భంగా మైసూరు మహారాజా ప్యాలెస్ ను మహాద్భుతంగా అలంకరిస్తారు. అమ్మవారి దేవాలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ మహర్నవమి రోజున దేవీ ఆలయాలు భక్తులరద్దీతో కిక్కిరిసి ఉంటాయి. విజయవాడ, కలకత్త, ఉజ్జయిని తదితర ప్రాంతాల్లో ఉన్న కనకదుర్గ ఆలయాలకు దేశం నలుమూలల నుండీ లక్షలాదిమంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. సింహవాహనారూఢై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం మొదలైన ఆయుధాలను ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదని విశ్వాసం. అన్ని అవతారాలలోనూ ఆది పరాశక్తి దుష్ట రాక్షసులను సంహరించింది ఆశ్వయుజ శుద్ధ నవమి నాడే. భగీరథుడు గంగను భువి నుంచి దివికి తెచ్చింది కూడా ఈనాడే. ఈ రోజు మరొక విశేషం ఆయుధ పూజ. దుర్గాష్టమి, విజయదశమి లాగే 'మహర్నవమి' కూడా అమ్మవారికి విశేషమైన రోజు మహిషాసుర మర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. అమ్మ దుర్గాదేవి అనేకావతారాల్లో అపరాజితాదేవి దుర్మార్గులను ఓడించి సన్మార్గులకు సుఖజీవనాన్ని అందించే అవతారం అపరాజిత - అంటే ఏవరి చేతా ఓడించబడనిది అని అర్థం. సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే... అంటూ అమ్మలగన్న అమ్మ మూల పుటమ్మ ను ఆరాధించిన వారికి, మహర్నమి నాడు అమ్మను స్తుతించినవారికి సకల వ్యాధుల బారినుండి కాపాడి సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది, అపమృత్యువును పోగొడుతుంది, పరిపుష్టికరమైన ఆహారాన్నిస్తుంది, సకలసంపదల నిస్తుంది.

# విజయ దివాస్ ను ఘనంగా జరుపుకోవాలి

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ఈ నెల 12న సామ్రాట్ అశోక విజయ దివాస్ ను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా కల్పితాలు కాకుండా నిజమైన చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. అశోక చక్రవర్తి కళింగ యుద్ధం కంటే ముందు రాజ్యకాంక్షతో యుద్ధాలు చేస్తూ రక్తాన్ని ఏరులై పారిస్తూ ఉండేవారన్నారు. కళింగ యుద్ధాన్ని చూసి బౌద్ధ బిక్షువు బోధనతో అర్థాన్ని స్వీకరించారన్నారు. ఆ రోజు నుండి తాను గాని, తన వంశస్థులు గానీ యుద్ధాన్ని నిషేధిస్తున్నట్టు అశోకుడు పేర్కొన్నారన్నారు. శాంతి ద్వారా మాత్రమే ప్రజలు సమానంగా, స్వతంత్రంగా, సంతోషంగా జీవిస్తారని తాను నమ్ముతూ హింసా విధానాన్ని వదిలేశాడని అశోకుడు చేసిన వాగ్దానమే విజయదశమి అని, ఈ పండగను వేల సంవత్సరాలుగా మన పూర్వికులు నిర్వహించు కుంటున్నారన్నారు. శాంతి, స్వాతంత్రము, సమానత్వము అనే ప్రయోజనాల మీద సమాజ నిర్మాణం జరగాలని కోరుకున్నదే ఈ విజయదశమి పండగ అన్నారు. దీన్నే ఆశోక విజయదశమి అని లేదా దమ్మ విజయ దినోత్సవంగా కూడా జరుపుకుంటున్నారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 6 లక్షల మంది అనుచరులతో కలిసి బౌద్ధ మతాన్ని స్వీకరించారని, తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి విజయ దశమికి నాగ్‌పూర్‌లో లక్షల మంది బౌద్ధులు సమావేశమవుతుంటారని తెలిపారు. దేశ ప్రజలంతా నిజమైన చరిత్రను తెలుసుకుని దేశ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకపోవాలన్నారు

# వైభవంగా దసరా ఏర్పాట్లు చేయాలి




## వివిధ శాఖల అధికారులతో రామగుండం ఎమ్మెల్యే సమీక్ష సమావేశం...

**అగ్ని ధార న్యూస్ రామగుండం:** ఈనెల 12న జరిగే విజయదశమి పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు గురువారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక పరిశ్రమల ప్రతినిధులతో నిర్వహించిన రివ్యూ మీటింగ్ ఆయన పాల్గొని మాట్లాడారు. గోదావరిఖని పట్టణంలోని సింగరేణి స్టేడియంలో ఈనెల 12న సాయంత్రం జరిగే విజయదశమికి కని విని ఎరుగని రీతిలో సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సింగరేణి సంస్థతోపాటు రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో దసరా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో అన్ని పరిశ్రమల ప్రతినిధులు సహకరించాలన్నారు. స్టేడియంలో భారీ రావణాసుర దహనం, టపాసుల మోతలతో దసరా సంబరాలు చేస్తామన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల అధికారుల నుంచి సూచనలు, సలహాలు తీసుకున్నారు. కార్మిక కుటుంబాలకు తోపాటు అన్ని వర్గాల ప్రజలు ఉత్సవాలలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి, ఎన్టీపీసీ, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికారులు, పోలీస్, ఫైర్, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులు హాజరయ్యారు. నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి సంస్థ జిఎం లలిత్ కుమార్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చండీయాగం పూజలో పాల్గొన్న మంత్రి ,ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్,( రామగుండం) :** ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కల్సి ,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ లు చండీయాగం పూజలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు చండీయాగం పూజలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ పాల్గొన్నారు

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**అగ్నిధార న్యూస్, ధర్మసాగర్:** సద్దుల బతుకమ్మ సంబరాలను ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఆటపాటలతో మహిళలు, యువతులు డీజే పాటలకు అనుగుణంగా డాన్సులు వేస్తూ కేరింతలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో చెరువు దగ్గర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు అన్ని విధాలుగా తగిన ఏర్పాట్లను చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిగా తరలివచ్చిన మహిళలు , యువతులు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు. సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# అవసరాలకు అనుగుణంగా భర్తీ చేయండి

## టీ టీ యూ నాయకులు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :.** జిల్లాలో DSC 2024 నియామకం అయ్యే ఉపాధ్యాయులను పాఠశాల ల అవసరాలకు అనుగుణంగా భర్తీ చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ (T T U) వనపర్తి జిల్లా శాఖ తరపున జిల్లా విద్యాశాఖ ఇన్చార్జి వీర శేఖర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం అధ్యక్షులుఅనిల్ కుమార్ మాట్లాడుతూ ఒక్కొక్కసారి గతంలో పిల్లలు తక్కువగా ఉన్నచోట ఎక్కువ మంది ఉపాధ్యాయులు పిల్లలు ఎక్కువగా ఉన్న చోట తక్కువ మందు ఉపాధ్యాయులు కనబడుతుంటారని పాఠశాలలో ఉన్న ఖాళీలకు విద్యార్థులకు అవసరమున్నటువంటి సబ్జెక్టులకు మ్యాచ్ అయ్యే విధంగా నియామకాలు జరిపితే బాగుంటదని ముందుగానే ఈ వినతిపత్రం ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బి ప్రతాప్ రెడ్డి, ఏదుల మండలం అధ్యక్షులు ప్రకాశ్ , రాజు తదితరులు వారి వెంట ఉన్నారు.

# దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సింగిరెడ్డి వాసంతి




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**నవరాత్రుల సందర్భంగా గురువారం సింహా యువత ఆధ్వర్యములో పాన్ గల్ రోడ్డు నెహ్రూ కమ్యూనిటీ హాలు లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల.శారద అశోక్ ఆహ్వానం మేరకు దర్శించుకొని ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ దశమి దసరా సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ,ఐకమత్యంగా ఉండేలా ఆశీర్వదించాలని అమ్మ వారిని కోరుకున్నారు. పూజలో కూర్చున్న దంపతులు నందిమల్ల.శారద అశోక్ మరియు అనితా తిరుపతయ్యలు వాసంతిని ఘనంగా సన్మానించారు. అమ్మవారిని ప్రతిష్టించిన సింహా యువత సభ్యులను వాసంతి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింహా యువత కె.రవి,కార్తీక్,మహేష్, బాగ్యమ్మ,నీలమ్మ,మణెమ్మ,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అటహాసంగా ప్రారంభమైన సద్దుల బతుకమ్మ వేడుకలు




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** గోదావరిఖని 8వ కాలనీ 16 డివిజన్ గణేష్ నగర్ లో సద్దుల బతుకమ్మ వేడుకలను హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ ఆవుల రాజేష్ యాదవ్ 16 డివిజన్ కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి అటహాసంగా ప్రారంభించారు. వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ లో పూలతో పూజించే బతకమ్మ పండుగను ఒక ప్రత్యేకత ఉంది 9 రోజులు తీరకపోవులతోటి బతుకమ్మను పేర్చి ఒక్కొక్క రోజు ఒక్కొక్క విశిష్టత జరుపుకోవడం తెలంగాణ లో ఆనవాయితీగా ఉంది ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు.బతుకమ్మ పండుగ మహిళా శక్తిని చాటుతుందని, తెలంగాణ ఉద్యమాన్ని సంఘటిత శక్తిగా మార్చడంలో బతుకమ్మ వేడుకలు ప్రపంచంలోనే ప్రత్యేక పాత్ర పోషించింది అని పేర్కొన్నారు.మన పండుగ, సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అని, తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలును బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అని అన్నారు. దేశంలో పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలోని ఉందని తెలిపారు. రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ మరియు కార్మిక లోకనికి విద్యావంతులకు పోలీస్ అధికారులకు సింగరేణి యాజమాన్యం వివిధ రాజకీయ నాయకులకు కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న హోం గార్డ్ కి ఆత్మీయ వీడ్కోలు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :**పోలీస్ శాఖలో ఎం. డి మన్సుర్ అహ్మద్ హోం గార్డ్ నంబర్ .270, మంచిర్యాల సబ్ యూనిట్ నందు గత 24సం,, లుగా హోం గార్డ్ గా విధులు నిర్వహించడం నిర్వహించారు. ఇట్టి హోంగార్డ్ గురువారం నాడు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐపీఎస్ (ఐజీ) తమ కార్యాలయంలో పూలమాల వేసి, శాలువా తో సత్కరించి జ్ఞాపిక ను అందజేశారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మంచిర్యాల జోన్ హోంగార్డ్స్ ఇంచార్జ్ ఏఆర్ ఎస్ఐ బీరమ్ సింగ్, పెద్దపల్లి జోన్ హోంగార్డ్స్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్ ఉన్నారు.

# నేడు సమీకృత గురుకుల పాఠశాల భవనం శంకుస్థాపన



## – శంకుస్థాపన చేయనున్న మంత్రి దుద్దిళ్ళ

**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని అడవి సోమనపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం 10-00 గంటలకు 25 ఎకరాల స్థలంలో 300 కోట్లతో నిర్మించబోతున్న మంథని సమీకృత గురుకుల పాఠశాల భవనానికి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం ఉదయం 11-00 గంటలకు అడవిసోమనపల్లి లో మంథని నియోజకవర్గములొని గీత కార్మికులకు 200 మందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కాటమయ్య సేఫ్ కిట్స్ ను మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు.

# జంగిరి పురంలో ఘనంగా బతుకమ్మ పండుగ





**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి పట్టణం జంగిడిపురము రోడ్ నెంబర్ 4 మహిళలల ఆధ్వర్యంలో గురువారం రాత్రి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ప్రదర్శనగా ఉంచి చుట్టు తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ బొడ్డెమ్మలు కొట్టారు. నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా అబ్బా హేమ లత మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్ర పదాయాలను ప్రతిబింబించే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. అయితే బతుకమ్మను దేవతగా కొలిచే తెలంగాణలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు మానభంగాలు జరగటం దారుణం అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జంగిడి వాణి, హేమలత, అనురాధ, సుమిత్రమ్మ, అనంతమ్మ,,హేమ, నాగేంద్రమ్మ,రాధా, రమా, సంధ్య, మౌనిక,పల్లవి, శృతి, వాణి, చిట్టి,వెంకటేశ్వరమ్మ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలపై వివక్ష తగదు బాలికలను కాపాడుకుందాం..




## మహిళా సాధికారిత జెండర్ స్పెషలిస్ట్ లు శ్రీ వాణి, సలోమిలి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ఆడపిల్లల పట్ల వివక్ష తగదని బాలికలను కాపాడుకుందామని వనపర్తి జిల్లా మహిళా సాధికారిత జెండర్ స్పెషలిస్ట్ లు శ్రీవాణి, సలోమీలు అన్నారు.ఇంటర్నేషనల్ గర్ల్స్ చైల్డ్ కార్యక్రమంలో భాగంగా గురువారం వనపర్తిలోని సుధా నర్సింగ్ హెూమ్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఆడ బిడ్డను చదివించాలని నేడు అన్ని రంగాలలో వారే ముందుంటున్నారని అన్నారు. ఆడపిల్లలు పుట్టిన మరియు కడుపుతో ఉన్న మహిళలకు ఆడపిల్లల పుట్టుక పట్ల భయాందోళన వద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ , సంరక్షణ కోసం ఎన్నో రకాల పథకాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా గ్రామీణ అభివృద్ధి శాఖ నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.ఆడపిల్ల విషయంలో ఎవరైనా కుటుంబ సభ్యులు తక్కువగా చేసి చూసిన హింసకు గురి చేసిన ఆడపిల్ల వద్దనే అబార్షన్ చేయించాలని ప్రయత్నం చేసిన గృహహింస నిరోదక చట్టం-2005, %ాజూచీణు ఖఽ% -1994 ప్రకారం శిక్షలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమాలలో సుధా నర్సింగ్ హెూమ్ వైద్యులు, సిబ్బంది, చికిత్స పొందుతున్న బాలింతలు, గర్భిణిలకు వారితో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 29వ వార్డులో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



## ప్రతిరోజు వెండి ప్రతిమల పంపిణీ

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :.** 29 వ వార్డు కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి మరియు కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.అమ్మవారి పూజ కార్యక్రమం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు లక్కీ డిప్ ద్వారా 25 మంది మహిళలకు గోపీనాథ్ జ్యువలరీ వారు అమ్మవారి ప్రతిమ గల వెండి నాణ్యాలను బహుమతిగా ఇస్తున్నారు. అనంతరం అల్పాహార కార్యక్రమం నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి మరియు, గంగవరం శ్యాంసుంధర్ రెడ్డి ,కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, సత్య నారాయణ, పార్థసారథి గౌడ్, ఈశ్వర్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, భాస్కర్, కవిరాజ్ గౌడ్, సుదర్శన్ గౌడ్, రాఘవేందర్, వెంకటేశ్వర్లు, మరియు కాలనీవాసులు మహిళలు పాల్గొంటున్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి..

## 11 న కాకుండా దసరా తర్వాతనే కార్మికులకు ఉత్పత్తిపై వివరించాలి

## భోజనాలకు బదులుగా కార్మికులకు గిఫ్టులు ఇవ్వాలి

## ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా స్వయం ప్రతిపత్తిగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సూచించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో ఏ నిర్ణయం తీసుకున్న స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే విధంగా రాజకీయ జోక్యం లేకుండా స్వేచ్ఛగా ఉండే విధంగా చూడాలని అన్నారు. గత ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని ప్రస్తుత ప్రభుత్వంలో అలాంటిది జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈనెల 11న యాజమాన్యం ప్రభుత్వం కార్మికులకు ఉత్పత్తి ఉత్పాదకలపై అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నిర్వహించ కార్యక్రమం దసరా తర్వాత నిర్వహిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. దసరా సందర్భంగా కార్మికుల హాజరు శాతం తగ్గుతుందని దానివల్ల కార్మికులకు అనుకున్న స్థాయిలో రీచ్ కాదని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్మికుల కుటుంబాలకు భోజనాలు ఏర్పాటు చేయడం అనేది సరికాదని కార్మికులకు ఎప్పటికీ గుర్తుండే విధంగా గిఫ్టులు, స్వీట్ బాక్స్ ఇస్తే బాగుంటుందని సూచించారు.11 న జరిగే కార్యక్రమం దసరా పండుగ తర్వాత ఏర్పాటు చేయాలని యజమాన్యాని, ప్రభుత్వాన్ని రాజ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మతాంగి రామ్ చెందర్, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, హైమత్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ..

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి...

## గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.

## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్..

**అగ్నిధార న్యూస్, మేడిపల్లి మండలం, అక్టోబర్ 10 :** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం రోజున వార్షిక తనిఖీ లో భాగంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్, బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%ం% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ వరిటకల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా , ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉమా మహేశ్వర రావు , డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు శ్యామ్ రాజ్,శ్రీకాంత్ ,నవీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# సుస్థిర సమగ్రాభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం



## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**పెద్దమందడి,ఖిల్లా ఘణపురం మండలాలతో నూతన వ్యవసాయం మార్కెట్ కమిటీ ఏర్పాటుమరియు డిజిటల్ కార్డు ద్వారా సంక్షేమ పథకాలఅమలు

ఇందిరమ్మ రాజ్యం లో ప్రజల సుస్థిర,సమగ్ర అభివృద్దే పరమావధిగా పాలన చేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలలో ఎమ్మెల్యే.ఉమ్మడి మహబూబ్ నాగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లు పలు కార్యక్రమాల్లో కలిసి పాల్గొన్నారు.ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతన ప్రాథమిక వ్యవసాయ,సహకార పరపతి సంఘం కార్యాలయ భవనాన్ని ప్రారంభించారువెంకటాం పల్లి గ్రామంలో సాగర కమ్యూనిటీ భవనంఆగరం గ్రామ ప్రాథమిక పాఠశాల నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు.మహిళలకు మహాలక్ష్మి పథకం రాయితి సిలిండర్ల ధ్రువపత్రాలను పంపిణీ చేసారు.

దేశం గొప్పపరిశ్రామిక,సామాజిక వేత్త రతన్ టాటాను కోల్పోవడం బాధకరమన్నారు.ఆయన మృతి పట్ల నిమిషం మౌనం పాటించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు.వనపర్తి నియోజకవర్గం లో సుమారు నాలుగు లక్షల జనాభా,దాదాపు మూడు లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు.పెరుగుతున్న జనాభాకానుగూణగంగా రైతుల సౌకార్యార్థం ఖిల్లా ఘనపురం,పెద్ద మందడి మండలలాలకు మరో వ్యవసాయం మార్కెట్ యార్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి సుముఖత చూపారని తెలిపారువనపర్తి నియోజకవర్గంలో వానాకాలం సంబంధించి సుమారు 2లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ని నిరవేరుస్తు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నామన్నారు.బిమహిళలను కోటిశ్వరులుగా చేయాలనీ,మహిళా సంఘాలను బలోపేతం చేసే దిశగా ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన లో మహిళలను భాగస్వాములను చేసామని,ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ భాద్యత మహిళ సంఘాలకు అప్పగించామన్నారు.గత పదేళ్ల పాలనలో బీఅర్ఎస్ పారీ ప్రజలకు చేసిందేమిలేదని,కేవలం అభివృద్ధి మాటున అవినీతికి కబ్జాలకి పాల్పడ్డారని ఆరోపించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం ముఖ్యం



## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు తమ విధులతో పాటు, ఆరోగ్యం పైనా దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని ప్రజావాణి హాలులో ఐ డి ఓ సి లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్ ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేసారు. ఆరోగ్యం, దాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను, జీవనశైలి, ఆహారపు అలవాట్లను తెలుపుతూ చక్కటి ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. నిత్యం వ్యాయామం కోసం కొంత సమయాన్ని కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏదైనా చేయగలమని సూచించారు. ఇప్పుడు మనం అవలంబించే అలవాట్లే వృద్ధాప్యంలో మన ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని చెప్పారు. శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిత్య జీవితంలో ఉండే ఒత్తిడులను ఎదుర్కొనేందుకు ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యమని చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంజిలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబాద్ మండలం గాదిర్యాల్ గ్రామం బతికే అంజిలయ్య గత వారం రోజుల కిందట బ్రెయిన్ స్టోక్ వల్ల ఆనారోగ్యంతో మరణించడం జరిగింది. గురువారంనాడు ఉమ్మడి గండిడు మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సెంట్రింగ్ మేస్త్రిలు మిల్లర్ మేస్త్రీలు బతికే అంజిలయ్య కుటుంబానికి తోటి సహెూదరుని గుర్తించి అందరితోపాటు కలిసి మెలిసి ఉండేవాడని మానవత్వాన్ని చాటుకొని 15000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నప్ప ,కోశాధికారి మోర బాలు ,సహాయ కార్యదర్శి రాములు, గాదీర్యాల్ స్థానిక సంఘం ఉపాధ్యక్షులు కోట్ల రాములు, కొంరెడ్డి పల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తిరుపతయ్య ,సంఘం సభ్యులు మిల్లర్ సంజీవ జంగం రెడ్డిపల్లి కోస్గి వెంకటయ్య, పెద్దతండ గోపాల్ నాయక్, నంచర్ల నాగేష్ ,మోకార్లబాద్ బాలప్ప ,సాలర్ నగర్ యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ పూర్తి చేయండి





### అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇప్పటి వరకు పరిష్కరించిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, ఇంకా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న ఎల్.ఆ ర్.ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారి లాగిన్ పరిధిలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్న లేఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, లాగిన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. సమావేశంలో వనపర్తి మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇతర మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సును ప్రారంభించినఎమ్మెల్యే





**అగ్నిధార న్యూస్ ఓదెల :** ఓదెల మండలంలోని రూప్ నారాయణపేట,శానగొండ, పొత్కపల్లి మీదుగా సుల్తానాబాద్ బస్సు సౌకర్యాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం రేవంత్ సర్కార్ తోనే సాధ్యమైందని ఆయన అన్నారు. రూపు నారాయణపేట, గొల్లపల్లి గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేదని ప్రజలు నా దృష్టికి తీసుకురాగా హుజురాబాద్ డిపో మేనేజర్ తో మాట్లాడి జమ్మికుంట గుంపుల మీదుగా ఇందుర్తి, బయమ్మపల్లి, శానగొండ, గొల్లపల్లి, రూపునారాయణపేట మీదుగా పాత్కపల్లి, మడక కనగర్తి మీదుగా సుల్తానాబాద్, కరీంనగర్ బస్టాండుకు చేరుకుంటుందన్నారు. బస్సు సౌకర్యాన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దసరా తర్వాత రూపు నారాయణపేట, బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోని రెండు సంవత్సరాలలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటామని తెలిపారు. రూపునారాయణపేట, గొల్లపల్లి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ పై ఫ్లైఓవర్ నిర్మాణానికి అధికారులు సర్వే నిర్వహించారని త్వరలోనే ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అవుతుందన్నారు. మారుమూల గ్రామాల్లోని ఉన్న ప్రజలందరికీ రవాణా సౌకర్యం సులభతరం చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు.

# ఊరూరా సద్దుల బతుకమ్మ సంబరాలు

**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ రూరల్ :** సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో. సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బతుకమ్మ పండుగ విశిష్టతను చక్కగా వివరించారు అశ్వయుజ మాసం వస్తుందంటే బతుకమ్మ పండుగ కూడా వచ్చేసినట్లే భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు ఒక్కొక్క రోజు ఒక్కో ప్రత్యేకంగా పిలవడం జరుగుతుంది. మొదటి రోజున ఎంగిలిపూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవ రోజు నాన్న బియ్యం బతుకమ్మ, 5వ రోజు. అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, అని ఆ రోజున బతుకమ్మ ఆడరు ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, 8వ రోజు వెన్నముద్దల బతుకమ్మ, 9వ రోజు సద్దుల బతుకమ్మ. గా పిలవడం జరుగుతుంది. ఈ పండగ తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూజరుపుకుంటారు. అయితే ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఈ పండగకి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అంటే రాష్ట్ర పండుగగా అధికారికంగా జరిపితే దసరాకు రెండు రోజుల ముందు వచ్చే ఈ పండుగను “బతుకమ్మ” పండుగ, గౌరీ పండగ, సద్దుల బతుకమ్మ పండగ.అనే పేర్లతో పిలుస్తారు “బతుకమ్మ వెనుక కథ....” బతుకమ్మ పండుగ వెనుక అనేక కథనాలు ఉన్నాయి వాటిలో ముఖ్యంగా పేర్కొనే కదా ఇది ఒక బాలిక భూస్వాముల ఆకృత్యాలను భరించలేక ఆత్మహత్య చేసుకుంది. అప్పుడు ఆ ఊరిలో ప్రజలందరూ ఆమెను కలకాలం బతుకమ్మ అని దీవించారట అప్పటినుంచి ఆ బాలికను కీర్తిస్తూ గౌరమని పూజిస్తూ స్త్రీలకు సంబంధించిన పండగ గా బతుకమ్మ ప్రాచుర్యం పొందింది బతుకమ్మ వేడుక సందర్భంగా స్త్రీలు అందరూ తమకు ఎలాంటి ఆపదలు రాకూడదని తమ భర్తకు, పిల్లలకు. ఎలాంటి ఆపద రాకూడదని గౌరమ్మని వేడుకుంటారు అలాగే బతుకమ్మ పండక్కి సంబంధించిన మరో వృత్తాంతం కూడా ప్రచారంలో ఉంది చోళ వంశ చక్రవర్తి “ధర్మాంగధుడు”. సంతానం కోసం పూజలు చేయగా ఆయన భార్య లక్ష్మీదేవి అనుగ్రహంతో ఒక కూతురిని కన్నది ఆమెకు లక్ష్మీ . అనే పేరు పెట్టారు పసిబిడ్డ అయినా లక్ష్మి అనేక గ్రంధాలను ఎదుర్కొంది అప్పుడు తల్లిదండ్రులు ఆమెకి “బతుకమ్మ” అని పేరు పెట్టారు బతుకమ్మను చేసే విధానం గునుగు, తంగేడు పూలతో, పాటు మిగతా పూలు ఒక రాగి పల్లెలో వలయకారంలో పేర్చుకుంటూ వస్తారు ఒక రంగు పువ్వు తర్వాత మరొక రంగు పువ్వును పేరుస్తూ ఆకర్షణయంగా ఉండే విధంగా బతుకమ్మని తయారు చేస్తారు.తర్వాత బతుకమ్మ మీద పసుపుతో చేసిన గౌరీ మాతను పెట్టి తన చుట్టూ దీపాలతో అలంకరిస్తారు. ఇలా తయారు చేసిన బతుకమ్మను ఇంట్లోని పూజ గదిలో పెట్టుకొని పూజిస్తారు ఆ తర్వాత ఆడపడుచులు కొత్త బట్టలు కట్టుకొని వాళ్లకు ఉన్న ఆభరణాలు ధరించి బతుకమ్మని బయటకు తీసుకువచ్చి ఆడపడుచులు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలతో “గౌరీ”దేవిని కీర్తిస్తూ పాటలు పాడుతారు. ఆడపడుచులు ఇలా చాలా సేపు ఆడాక చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆపై పళ్లెంతో తెచ్చిన నీటితో ఆడవారు వాయినమమ్మా, వాయినం. అంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఆ తర్వాత ఇంటి నుండి తీసుకువచ్చిన పెరుగన్నం, మొక్కజొన్నలు, లేదా వేరుశెనగ, పెసర పప్పు పంచదారను కలిపిన సత్తుపిండి ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకొని ప్రసాదంలా స్వీకరిస్తారు. అని మహిళలు వివరించారు ఈ సంబరాల్లో మహిళలు, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# కాలనీలో హత్య



**అగ్నిదార న్యూస్ గోదావరిఖని** రామగుండం కమిషనరేట్ పరిధిలోని 8 ఇంక్లైన్ కాలనీ సంతోష్ నగర్ లో గురువారం రోజు సాయంత్రం సాయి వినయ్ ఇంట్లో హత్యకు గురైనాడు. వివరాలు మృతుడు సాయి వినయ్ (25) అంజలి అనే అమ్మాయినీ ప్రేమ వివాహం చేసుకొని సహజీవనం చేస్తున్నాడు. అంజలికి ఇంతకుముందే వివాహం జరిగిందని ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. వివాహం ఇష్టం లేక సాయి వినయ్ తో జీవనం సాగిస్తుంది. ఇతనితో ఉండడం అంజలి తమ్ముడు, మొదటి భర్తతో కలిసి సాయి వినయ్ ని హత్య చేశారు. ఎసిపి రమేష్ టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. త్వరలోనే నిందితుని పట్టుకుంటామని నిందితులు పరారీలో ఉన్నట్లు ఎ సి పి రమేష్ చెప్పారు.

# భోజనల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన.అర్జీ త్రీ.జి.ఎం



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించి నందుకు గాను ఈ నెల 11న రామగుండం అర్జీ త్రీ ఏరియాలోని వివిధ గనులు,విభాగాలలో సింగరేణి సంస్థ ప్రస్తుత స్థితి గతులు,భవిష్యత్తు ప్రణాళిక పై నిర్వహించనున్న అవగాహన కార్యక్రమంతో పాటు ఏరియాలో పని చేస్తున్న ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు భోజనాల ఏర్పాట్లపై రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ నిర్వహించనున్న అవగాహన కార్యక్రమం భోజనల ఏర్పాట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు.భోజనాలకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎవరికీ ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు .ఈ సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి,కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం జి.రఘుపతి,ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జె.రాజశేఖర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థినికి సన్మానం



**అగ్ని ధార న్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన నేరెళ్ల రజిని ఓపెన్ క్యాటగిరిలో పెద్దపల్లి జిల్లాలో 11వ ర్యాంక్ తో స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ జాబ్ పొందడం జరిగింది. వారిని సుల్తానాబాద్ మండ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సుల్తానాబాద్ రజకసంఘం మండల ప్రెసిడెంట్ నిట్టూరి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు నిట్టూరి రాజేశం వైస్ ప్రెసిడెంట్ నిట్టూరి అంజయ్య, తోటపల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శులు కొత్తకొండ శ్రీనివాస్ నిట్టూరి దీపక్, అధ్యక్షులు మైసయ్య సలహాదారుడు నిట్టూరి కృష్ణ కోశాధికారి నిట్టూరిఆనంద్ కార్యవర్గ సభ్యులు చాతల శివ నిట్టూరిశ్రీనివాస్ బూత్కూరిశంకర్ పెద్దపెల్లి జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ ఆలేటి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్ పి.యల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**అగ్నిధారన్యూస్ (సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గ ము స్థానిక బాగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన జడ్ పి యల్ క్రికెట్ టోర్నమెంట్ ను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో ఈ జడ్ .పి.యల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఆనందకరం,ఈక్రికెట్ టోర్నమెంట్ లో అందరూ పాల్గొని ఈ జడ్.పి.యల్ క్రికెట్ టోర్నమెంట్ ని అందరూ విజయవంతం చెయ్యాలన్నారు .అదేవిధంగా క్రీడలు మానసికంగా ధృడంగా,ఆరోగ్యంగా,ఆనందంగా ఉండడానికి ఉపయోగపడతాయి అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ సోసైటి చైర్మన్ లు,యూత్ కాంగ్రెస్ యన్ యస్ యూ ఐ నాయకులు, జడ్ పి.యల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలతో ప్రజలు సంతోషంగా ఉండాలి





## చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో చండీ హెూమంలో పాల్గొన్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి పట్టణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చండీ హెూమ కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ % బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ నీ ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంమంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని వుండాలని అలగే కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఆర్థికంగా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం కమిటి సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దారమోని గణేష్ పూరి రమేష్, గోవింద్ కృష్ణయ్య, గోవింద్ శ్రీను,వట్టేపు కిషోర్,పర్వతాలు గౌడ్ ,సురేష్ గౌడ్ ,రామకృష్ణ ,రవి ,విష్ణు, అల్లుడు కృష్ణ ,శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్య నేర్పిన గురువులను మరిపోవద్దు



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో గల ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన 2010 –2011 సంవత్సరం ఐతోలు గ్రమానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి జంపుల రాజు అధ్యక్షత వహించడం జరిగింది చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడుపుతూ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పలువురు విద్యార్థులు మాట్లాడుతూ, తమ గురువులు నేర్పించిన విద్యా బుద్దుల వల్లనే తాము వివిధ రంగాలలో స్థిర పడ్డాము అని తమ ఉపాధ్యాయులు తమ పట్ల అందించిన ప్రేమాభిమానాలు గుర్తు చేసుకుని తమకు ఎంతో ఇష్టమైన తమ ప్రధానోపాధ్యాయులు పి.బాలశంకర్ సార్ కు సన్మానం నిర్వహించారు. ఉపాధ్యాయుడు బాల్ శంకరయ్య మాట్లాడుతూ నా శిష్యులు ప్రభుత్వ ,ప్రైవేట్ ఉద్యోగాల్లో ఒక స్థాయిలో ఉండడం నాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అదే విధంగా ప్రతి విద్యార్థి కూడా తమ జీవితానికీ మార్గం చూపిన గురువుల పట్ల కృతజ్ఞత భావన చూపాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజాలందరిపై ఉండాలి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతలను దర్శించుకోని పూజలు నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అనంతరం మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గం లోని ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అనంతరం ఉత్సవ కమిటీ వారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సన్మానించారు. కడ్తల్ మండలంలో ఏర్పాటు చేసిన సుమారు 50మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, గట్ల కేశవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యటా నరసింహ, వెల్జాల్ మాజీ ఎంపిటిసి మల్లెకిడి అంబాజీ ,వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, ఏ వెంకటరెడ్డి , టి కృష్ణయ్య గౌడ్,వి.రాజు ,గ్రామ కాంగ్రెస్ నాయకులు మదిగట్ల యాదయ్య, ఏ శ్రీనివాస్ గౌడ్, బి రవి కుమార్,టి భాస్కర్, ఎమ్. ఎల్లయ్య, పెంటయ్య, , తలకొండపల్లి, కడ్తాల్ మండలాల, ముఖ్య నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా జాగృతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఎడవ రోజు దుర్గామాత దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి యువజన సంఘ సభ్యులు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాతగా బొయ భూమేష్ వారి కుటుంబ సభ్యులు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ తమ భక్తిని చాటు కుంటున్నారు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కె ఎం నారాయణ ఈసా జే వీరాజీ బి రాములు, ఉషన్ ఆర్టిసి కార్యక్రమంలో జాగృతి యువజన సంఘం అధ్యక్షులు కే రామచంద్రయ్య మాజీ ప్రెసిడెంట్లు మేదరి ఎం వెంకటేష్ హనుమంతు కే అంజనేయులు, డి వెంకటేష్, జి లక్ష్మయ్య , బి హనుమంతు, జే నవీన్ , బి రాజు, ఈ మల్లేష్ గౌడ్ ,కే వెంకట్ , ఎం హరి, ఈ సురేష్ , జి కృష్ణ,యూత్ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



# కనీస వేతనాలు పెంచాలి

## పాలమూరు విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల సంఘం.

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పిజి సెంటర్ కొల్లాపూర్ వనపర్తి నుంచి కూడా ఉద్యోగులు పాల్గొన్నారు గత మూడు సంవత్సరాల నుంచి విశ్వవిద్యాలయంలో కనీస వేతనాలు పెంచడం లేదని ఎన్నో సార్లు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది 2021లో జీవో నెంబర్ 60 తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది కానీ మాకు ఇంతవరకు జీవో నెంబర్ 60 అమలు చేయలేదు కాబట్టి వెంటనే 2021 లో వచ్చిన మినిమం వెయిట్ జీవో నెంబర్ 16 అమలుచేసి 21 నుంచి మాకు అందరికీ ఏరియర్స్ కూడా వెంటనేఅధికారులు ఇవ్వాలని ఈరోజు మా సమావేశంలో తీర్మానించడం జరిగింది మా విశ్వవిద్యాలయ అధికారులు జీవో నెంబర్ 60 ఇవ్వాలని పాలకమండలి సమావేశంలో తీర్మానించి ప్రభుత్వానికి కూడా నివేదిక పంపించడం జరిగింది. కావున అందరికీ త్వరలో జీవో నెంబర్ 60 అమలు చేసి మా అందరినీ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జేఆర్ రామ్మోహన్ జి మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల తలను దృష్టిలో ఉంచుకొని సమాన పనికి సమాన వేతనం పనికి తగ్గ వేతనం ప్రభుత్వం అమలు చేసిన జీవోను మా అందరికీ వర్తింపజేయాలని ఈ దసరా పండుగ సందర్భంగా అధికారులకు విన్నవించుకుంటూ మాకు వేతనాలు పెంచాలని మాట్లాడడం జరిగింది ఉపాధ్యక్షురాలు రాగిణి మేడం మాట్లాడుతూ చిన్న జీతాలతో కుటుంబాలను పోషించాలని పరిస్థితిలో మేము విధులు నిర్వహిస్తున్నాము అధికారులు వెంటనే మా ఉద్యోగులందరికీ జీవో నెంబర్ 60న అమలు చేయాలని మాట్లాడడం జరిగింది జరిగింది కొల్లాపూర్ పిజి సెంటర్ నుంచి వచ్చిన అర్జున్ మాట్లాడుతూ మనమందరం ఐక్యంగా ఉంటే ఏ సమస్య అయినా సాధించుకోవచ్చని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కోశాధికారి రాజేందర్, సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది




# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి//సుల్తానాబాద్ రూరల్ :** సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో. సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు పాటల ద్వారా బతుకమ్మ పండుగ విశిష్టతను చక్కగా వివరించారు. అశ్వయుజ మాసం వస్తుందంటే బతుకమ్మ పండుగ కూడా వచ్చేసినట్లే భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు ఒక్కొక్క రోజు ఒక్కో ప్రత్యేకంగా పిలవడం జరుగుతుంది. మొదటి రోజున ఎంగిలిపూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవ రోజు నాన్న బియ్యం బతుకమ్మ, 5వ రోజు. అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, అని ఆ రోజున బతుకమ్మ ఆడరు ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, 8వ రోజు వెన్నముద్దల బతుకమ్మ, 9వ రోజు సద్దుల బతుకమ్మ. గా పిలవడం జరుగుతుంది. ఈ పండగ తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ జరుపుకుంటారు. అయితే ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో ఈ పండగకి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అంటే రాష్ట్ర పండుగగా అధికారికంగా జరిపితే దసరాకు రెండు రోజుల ముందు వచ్చే ఈ పండుగను "బతుకమ్మ" పండుగ, గౌరీ పండగ, సద్దుల బతుకమ్మ పండగ. అనే పేర్లతో పిలుస్తారు "బతుకమ్మ వెనుక కథ...." బతుకమ్మ పండుగ వెనుక అనేక కథనాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా నాటి కాలంలో ఒక బాలిక భూస్వాముల ఆకృత్యాలను భరించలేక ఆత్మహత్య చేసుకుంది. అప్పుడు ఆ ఊరిలో ప్రజలందరూ ఆమెను కలకాలం బతుకమ్మ అని దీవించారట... అప్పటినుంచి ఆ బాలికను కీర్తిస్తూ గౌరమ్మని పూజిస్తూ స్త్రీలకు సంబంధించిన పండగగా బతుకమ్మ ప్రాచుర్యం పొందింది. బతుకమ్మ వేడుక సందర్భంగా స్త్రీలు అందరూ తమకు ఎలాంటి ఆపదలు రాకూడదని తమ భర్తకు, పిల్లలకు. ఎలాంటి ఆపద రాకూడదని గౌరమ్మని వేడుకుంటారు. అలాగే బతుకమ్మ పండక్కి సంబంధించిన మరో వృత్తాంతం కూడా ప్రచారంలో ఉంది చోళ వంశ చక్రవర్తి "ధర్మాంగధుడు". సంతానం కోసం పూజలు చేయగా ఆయన భార్య లక్ష్మీదేవి అనుగ్రహంతో ఒక కూతురిని కన్నది ఆమెకు లక్ష్మి . అనే పేరు పెట్టారు పసిబిడ్డ అయినా లక్ష్మి అనేక గ్రంధాలను ఎదుర్కొంది అప్పుడు తల్లిదండ్రులు ఆమెకి "బతుకమ్మ" అని పేరు పెట్టారు బతుకమ్మను చేసే విధానం గునుగు, తంగేడు పూలతో, పాటు మిగతా పూలు ఒక రాగి పల్లెలో వలయకారంలో పేర్చుకుంటూ వస్తారు ఒక రంగు పువ్వు తర్వాత మరొక రంగు పువ్వును పేరుస్తూ ఆకర్షణయంగా ఉండే విధంగా బతుకమ్మని తయారు చేస్తారు. తర్వాత బతుకమ్మ మీద పసుపుతో చేసిన గౌరీ మాతను పెట్టి తన చుట్టూ దీపాలతో అలంకరిస్తారు. ఇలా తయారు చేసిన బతుకమ్మను ఇంట్లోని పూజ గదిలో పెట్టుకొని పూజిస్తారు ఆ తర్వాత ఆడపడుచులు కొత్త బట్టలు కట్టుకొని వాళ్లకు ఉన్న ఆభరణాలు ధరించి బతుకమ్మని బయటకు తీసుకువచ్చి ఆడపడుచులు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలతో "గౌరీ"దేవిని కీర్తిస్తూ పాటలు పాడుతారు. ఆడపడుచులు ఇలా చాలా సేపు ఆడాక చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆపై పళ్లెంతో తెచ్చిన నీటితో ఆడవారు వాయినమమ్మా, వాయినం. అంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఆ తర్వాత ఇంటి నుండి తీసుకువచ్చిన పెరుగన్నం, మొక్కజొన్నలు, లేదా వేరుశెనగ, పెసర పప్పు పంచదారను కలిపిన సత్తుపిండి ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకొని ప్రసాదంలా స్వీకరిస్తారు. అని మహిళలు వివరించారు. గురువారం జిల్లాలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు అక్కడక్కడ కొంత వర్షం అసౌకర్యం కల్పించినప్పటికీ, పూర్తిస్థాయిలో వాతావరణం సహకరించడంతో మహిళలు, చిన్నపిల్లలు పడి పాడారు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు ఉదయం వరకు కొనసాగాయి.



**అగ్నిధార న్యూస్(సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గ ము ,మొగుడంపల్లి మండల్,భవనమ్మ పల్లి లో వెలసిన తుల్జా భవాని మాత ను దసరా శరన్నవరాత్రి లు పురస్కరించుకుని దర్శించుకున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ పాదయాత్ర కమిటీ సభ్యులు .ప్రతి సంవత్సరం దసరా పండుగ కు ముందు రోజు పాదయాత్ర కమిటీ సభ్యులు దాదాపు 800 సంవత్సరం లో మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ గారిచే నిర్మించ బడ్డ తుల్జా భవాని మాత ను దర్శికుని మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ రాష్టం లో ఎక్కడలేని విదంగా ఛత్రపతి కి కూడా గుడి నిర్మాణం ఉండడం విశేషం. ఈ పాదయాత్ర ,అదే విదంగా గ్రామ ప్రజల సహకారం తో ప్రతి సంవత్సరం అమ్మవారి భక్తులు అధికమవ్వుతున్నారు. తెలంగాణా నలుమూలల నుండి చాలా మంది భక్తులు వచ్చి అమ్మ వారిని దర్శించుకుకుంటున్నారు. అమ్మవారికి ఆలయం కూడా రోజు రోజు కు ఎంతో అభివృద్ధి లో వెలుగుతుంది. 12 వ పాదయాత్ర కమిటీ సభ్యులు కొండాపురం నర్సిములు,విశ్వనాథ్ యాదవ్,పెద్దగొల్ల నారాయణ,నరేష్ పాటిల్,దుర్గయ్య, బంటు విశ్వనాథం,విశ్వనాధ్ స్వామి,వైద్యనాథ్, ఆనందీశ్వర్, అంజి ముదిరాజ్,గోపాల్ వకిల్,శంకర్ సాగర్,వెంకట్ సాగర్,సిద్దు వకిల్,దేవరాజ్,గొల్ల శ్రీనివాస్,బుచ్చినెల్లి వెంకట్,పి.జి శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి,విరేశ్,గ్రామస్తులు నారాయణ,మారుతిరావు,శ్రీపతి రావు,జగన్నాథ్ రెడ్డి,శివ కృష్ణ,అంజన్న, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవ ఆఫర్లు

**హైదరాబాద్ :** చలనచిత్ర రంగంలో విశిష్ట నటులుగా వెలుగొందుతున్న మరియు రాజకీయ రంగంలో హిందూపురం ఎమ్మెల్యేగా రాణిస్తున్న నందమూరి బాలకృష్ణ ఈరోజు వారాహి సిల్క్స్ షోరూం ను జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్, హైదరాబాద్ వద్ద అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారాహి సిల్క్స్ అటు సాంప్రదాయ వస్త్రాలకు ఇటు ఫ్యాషన్ వస్త్రాలకు వారధిగా నిలుస్తుంది అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారాహి సిల్క్స్ ప్రచార కర్త అయిన వర్తమాన సినీ నటి మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.. తమ వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవం సందర్భంగా ఖాతాదారులకు అమూల్యమైన ఆఫర్లను మరియు కానుకలను ప్రవేశ పెడుతున్నామని దసరా మరియు దీపావళి పండుగలు వివాహాది వేడుకలకు కుటుంబం అంతటికి కావలసిన వస్త్రాలను కొనుగోలు చేసి అద్వితీయమైన ఆఫర్లను అందుకోవలసినదిగా నిర్వాహకులు వారు అభ్యర్థించారు. తమ షోరూం నందు అన్ని రకాల వేడుకలకు కావలసిన పట్టు చీరలు దగ్గర నుంచి కాటన్ చీరలు వరకు, సంప్రదాయ వస్త్రాల నుండి ఫ్యాషన్ వస్త్రాలు వరకు అందుబాటులో ఉంటాయని వివరించారు. మా ఖాతాదారులకు నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకే అందిస్తామని వారు చెప్పారు. వారాహి సిల్క్స్

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com